ఏయూ రిజిస్ట్రార్‌గా మళ్లీ ఆచార్య కృష్ణమోహన్..!

- ఒకటి రెండు రోజుల్లో ప్రొఫెసర్‌గా ప్రభుత్వ రీ ఎంప్లాయిమెంట్ ఉత్తర్వులు

విశాలాంధ్ర - విశాఖ సిటీ: ఆంధ్ర విశ్వవిద్యాలయం కామర్స్ అండ్ మేనేజ్మెంట్ విభాగ ఆచార్యునిగా, వర్సిటీ రిజిస్ట్రార్‌గా సేవలందించి పదవి విరమణ పొందిన ఆచార్య వడ్డాది కృష్ణమోహన్ వర్సిటీ ప్రొఫెసర్‌గా పునర్నియామకం పొందనున్నారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఒకటి రెండు రోజుల్లో అధికారిక ఉత్తర్వులు జారీ చేయనుంది. దీంతో మళ్లీ ఆయనే వర్సిటీ రిజిస్ట్రార్ అయ్యే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. రీ ఎంప్లాయిమెంట్ పొందిన గత రెండుసార్లు కూడా ఏయూ వైస్ చాన్సలర్, పాలకవర్గం నిర్ణయం మేరకు ఆచార్య కృష్ణమోహన్ రిజిస్ట్రార్‌గా పనిచేశారు. ఇప్పుడు కూడా అదే జరగనుందని తెలుస్తుంది. కానీ గతానికి భిన్నంగా ఈసారి రిజిస్ట్రార్‌గా ఆరు నెలల కాలానికి నియమితులు కానున్నట్లు సమాచారం. గతంలో రీ ఎంప్లాయిమెంట్ పొందిన రెండుసార్లు కూడా ఏడాది చొప్పున పనిచేశారు. వర్సిటీ ఆచార్యునిగా, రిజిస్ట్రార్‌గా సమర్థవంతమైన సేవలు అందించిన వ్యక్తిగా పేరుగాంచిన ఆచార్య వి. కృష్ణమోహన్ మరలా నియమితులు కానుండడంతో పాటు, రిజిస్ట్రార్ అవుతారనే అంశంపై వర్సిటీ వర్గాలు హర్షం వ్యక్తం చేస్తున్నాయి.

గీతంలో ఫైజర్ ఆసియా పసిఫిక్ ఉపాధ్యక్షుడు

విశాలాంధ్ర - మధురవాడ: ప్రముఖ ఔషధ పరిశ్రమ ఫైజర్ ఆసియా పసిఫిక్ ఉపాధ్యక్షుడు ఆండ్రూ చాట్ ఫీల్డ్ గీతం డీమ్డ్ విశ్వ విద్యాలయాన్ని గురువారం సందర్శించారు. గీతం విశ్వవిద్యాల యంతో కుదుర్చుకున్న అవగాహన ఒప్పందంలో భాగంగా ఫైజర్ అటానమస్ టీమ్ (పాట్) ఎంపికైన గ్రామీణ ప్రాంత బాలికలకు రసాయన శాస్త్ర విభాగం ప్రత్యేక కోర్సు నిర్వహిస్తుంది. శిక్షణ పొందుతున్న వారితో ఫైజర్ ఉపాధ్యక్షుడు ముఖాముఖి భేటీ అయ్యారు. గీతంలో లభిస్తున్న శిక్షణ పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం గీతం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ దయానంద సిద్దవట్టం, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డి.గుణ శేఖరన్, స్కూల్ ఆఫ్ సైన్స్ డీన్ ప్రొఫెసర్ బాల్‌కుమార్ మార్తి, ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె.వేదవతి, రసాయన శాస్త్ర విభాగం అధిపతి ప్రొఫెసర్ బి.శ్రీనివాస్‌రావులతో సమావేశం అయ్యారు. ఔషధ రంగంలో ఫైజర్‌తో సంయుక్త పరి శోధనలపై ఆసక్తితో ఉన్నట్లు వైస్ ఛాన్సలర్ దయానంద సిద్దవట్టం తెలియజేశారు. గీతంలోని వివిధ విభాగాలలో జరుగుతున్న పరిశోధన ప్రాజెక్టులను వివరించారు. కార్యక్రమంలో ఫైజర్ విశా ఖ సైట్ హెడ్ విక్రమ్ శుక్లా, ఫైజర్ అధికారులు పాల్గొన్నారు.

ఆర్థిక క్రమశిక్షణ లేని బడ్జెట్

మాడుగుల టీడీపీ నేత పైలా విమర్శ

విశాలాంధ్ర - కె.కోటపాడు: వైసీపీ ప్రభుత్వం రాష్ట్రానికి వచ్చే ఆదాయం ఎంత? ఖర్చులు ఎంత ?..చేసిన అప్పులు ఎంత ? అనే విషయాలేమీ స్పష్టం చేయకుండా బడ్జెట్ అంకెల పేరిట ప్రజలను మోసం చేస్తున్నదని మాడుగుల నియోజకవర్గ టీడీపీ నాయకులు పైలా ప్రసాదరావు విమర్శించారు. ఏపీ ప్రభుత్వం గురువారం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై పైలా వ్యాఖ్యానిస్తూ కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న అనేక పథకాలకు మ్యాచింగ్ గ్రాంట్లు ఇవ్వని దుస్థితిలో రాష్ట్ర ప్రభుత్వం ఉందన్నారు. ఆ పథకాలు నిర్వీర్యమవుతున్నా పట్టనట్టు వ్యవహరిస్తున్నదని తప్పుబట్టారు. మంత్రి బుగ్గన ప్రవేశ పెట్టిన బడ్జెట్ ముమ్మాటికీ ఆర్థిక క్రమశిక్షణ లేని బడ్జెట్‌గా పేర్కొన్నారు. లెక్కల్లో మాత్రం ప్రభుత్వం రూ.2.79 లక్షల కోట్లు బడ్జెట్ ప్రవేశపెట్టిందని..వాస్తవాలు అడిగితే టీడీపీ సభ్యుల్ని సస్పెండ్ చేయడం సిగ్గుచేటు అన్నారు. వైసీపీ ప్రభుత్వం 6 లక్షలపైగా ఉద్యోగాలు కల్పించినట్టు పేర్కొనడం హాస్యాస్పదంగా ఉందన్నారు.

అంగన్వాడీ పోస్టుల భర్తీకి దరఖాస్తులు: కలెక్టర్

విశాలాంధ్ర బ్యూరో - ఏఎస్ఆర్ జిల్లా: అల్లూరి సీతారామరాజు జిల్లాలో ఖాళీగా ఉన్న 48 అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు, మినీ అంగన్వాడీ కార్యకర్తల పోస్టుల భర్తీకి అర్హుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. పాడేరు డివిజన్ ఫరిదిలో ఖాళీగా ఉన్న 26 అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు, మినీ అంగన్వాడీ కార్యకర్తల పోస్టుల భర్తీకి, రంపచోడవరం డివిజన్ ఫరిధిలో ఖాళీగా ఉన్న 09 అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు, మినీ అంగన్వాడీ కార్యకర్తల పోస్టుల భర్తీకి, చింతూరు డివిజన్ పరిధిలో ఖాళీగా ఉన్న 13 అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు, మినీ అంగన్వాడీ కార్యకర్తల పోస్టుల భర్తీకి, చర్యలు తీసుకున్నట్లు జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో వివరించారు. ఈనెల 24వ తేదీ సాయంత్రం ఐదు గంటల లోగా సంబంధిత శిశు అభివృద్ధి పథకం అధికారికి నేరుగా గాని పోస్ట్ ద్వారా గాని దరఖాస్తులు సమర్పించాలని కలెక్టర్ తెలిపారు. అంగన్వాడీ కార్యకర్త, ఆయా, మినీ కార్యకర్తల పోస్టులకు దరఖాస్తు చేయద లచిన మహిళలు తప్పనిసరిగా పదోతరగతి ఉత్తీర్ణత పొంది ఉండా లని, ప్రధానంగా స్థానికంగా నివాసం కలిగి ఉండాలని వివాహిత స్త్రీ అయి ఉండాలని కలెక్టర్ తెలిపారు. మార్కుల ఆధారంగా పూర్తి పారదర్శకతతో నియామకాలు జరుగుతాయని తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి, మరొకరికి తీవ్ర గాయాలు



విశాలాంధ్ర - పాయకరావుపేట రూరల్: మండలంలోని పెదరామభద్రపురం శివారు చిననర్సా పురం సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందగా మరొకరు తీవ్ర గాయాల పాలయ్యారు. శ్రీరాంపురం గ్రామానికి చెందిన సిహెచ్ నాని (22) అతని స్నేహితుడు కే. చిన్న (24) ఇరువురు ద్విచక్ర వాహనం పై తెల్లవారు జామున మూడు గంటల ప్రాంతంలో వస్తుండగా చిన నర్సాపురం గ్రామం సమీపంలో కుక్క అడ్డు రావడంతో ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో ఇద్దరు తీవ్ర గాయాలు పాలయ్యారు. చికిత్స నిమిత్తం తుని ఏరియా ఆసుపత్రికి తరలించగా నాని మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. తీవ్ర గాయాలైన చిన్న కు చికిత్స నిర్వహించి మెరుగైన చికిత్స కోసం కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. సి.ఐ పాలిన అప్పలరాజు ఆదేశాల మేరకు ఎస్.ఐ. సత్యనారాయణ కేసు నమోదు చేసి దర్యాప్తు నిర్వహిస్తున్నారు.

సచివాలయ సిబ్బంది సక్రమంగా విధులు చేపట్టాలి

విశాలాంధ్ర - హుకుంపేట: సచివాలయ సిబ్బంది సక్ర మంగా విధులకు హాజరు కావాలని డీపీవో కొండల రావు పేర్కొన్నారు. మండలంలో తీగలవలస పంచాయతీ కేంద్రంలో సచివాలయాన్ని ఆయన పరిశీలించారు. సచివాలయంలో రికార్డులు, పం చాయతీలో పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. సచి వాలయ సిబ్బంది సక్రమంగా విధులకు హాజరు కావాలని, లేనిపక్షంలో చర్యలు తప్పవన్నారు. ప్రజల సమస్యలు తెలుసుకొని అధికారులకు పంపించాలని అలాగే సర్టిఫికెట్లు అమలు త్వరగా చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఈవోఆర్డీ వి.పరశురామ్, సెక్రటరీ సాగర్, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గన్నవరం మెట్టలో రక్షణ గోడ ఏర్పాటు

విశాలాంధ్ర - నాతవరం: మండలంలో గన్నవరం మెట్టలో గల పైలవాని చెరువుకు వెళ్లే కాలువకు రక్షణ గోడ నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. దీర్ఘకాలంగా అక్కడి వార ంతా ఈ సమస్యను పదేపదే మొరపెట్టు కోవడంతో ఎట్టకేలకు నిధులు మంజూరై పనులు జరుగుతున్నాయి. ఈ గ్రామంలోని ఇళ్లను ఆనుకొని పైలవాని చెరువుకు కాలువ ద్వారా నీరు వెళు తుంది. ఖరీఫ్‌లో తాండవ రిజర్వాయర్ నీరు పొలాలకు విడుదల చేసినప్పుడు అదే సమయంలో భారీ వర్షాలు కురిస్తే నీరు పొంగి ప్రవహిస్తూ ఇళ్లలోకి చేరుతోంది. దీంతో ఇళ్లన్నీ ముంపునకు గురవుతున్నాయి. ఈ సమస్య పరిష్కరిం చాలని అక్కడి వారు అధికారులు, ప్రజాప్రతినిధులను పలుమార్లు వేడుకున్నారు. దీంతో నీటిపారుదలశాఖ నుండి నిధుల మంజూరు కావడంతో రక్షణ గోడ పనులు జరుగుతున్నాయి.

సర్పంచ్ చొరవతో సెల్ టవర్‌కు శంకుస్థాపన

విశాలాంధ్ర - డుంబ్రిగూడ: మండలంలోని సొవ్వ పంచాయతీ పరిధిలోనున్న సెల్ వినియోగదారులు పడుతున్న ఇబ్బందుల దృష్ట్యా ఆ పంచాయతీ సర్పంచ్ పందోయి అశోక్ కుమార్ చొరవతో సెల్ టవర్ ఏర్పాటుకు గురువారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ అశోక్ కుమార్ మాట్లాడుతూ సొవ్వ, గసభ పంచాయితీలకు సెల్ సౌకర్యం లేక నిరుద్యోగులు, వివిధ శాఖ ప్రభుత్వ అధికారులు అనేక ఇబ్బందులు పడే పరిస్థితులు ఉన్నాయన్నారు. అయితే ఈ విషయంపై జిల్లా కలెక్టర్ ప్రాజెక్ట్ అధికారి వారికి లిఖితపూర్వకంగా తమ సమస్యలను సమర్పించడంతో స్పందించిన అధికారులు సెల్ టవర్ ఏర్పాటుకు చర్యలు చేపట్టడం జరిగిం దన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రాంప్రసాద్, పంచాయతీ నాయకులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

ఉరి వేసుకుని యువతి ఆత్మహత్య

విశాలాంధ్ర - పాయకరావుపేట రూరల్: అనారోగ్య సమస్యల కారణంగా మండలంలోని గోపాలపట్నం గ్రామానికి చెందిన చింతాకుల గౌరీ దేవి (24) ఇంటి వంటగదిలో దూలానికి పైట చెంగుతో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకుంది. రెండు నెలల నుండి తీవ్రమైన గొంతు నొప్పి, ముక్కు లోపల పుండు తో తీవ్ర ఇబ్బంది పడుతుంది. బాధలు తట్టుకోలేక ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుంది. తండ్రి నాగేశ్వరావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్సై జోగారావు కేసు నమోదు చేసి, దర్యాప్తు నిర్వహిస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నక్కపల్లి ఏరియా ఆసుపత్రి కి తరలించారు.

రహదారి విస్తరణకు ఎటువంటి సందేహం లేదు

సీపీఐ అనకాపల్లి జిల్లా కార్యదర్శి బాలేపల్లి

విశాలాంధ్ర - నర్సీపట్నం: ఏజెన్సీ ముఖ ద్వారమైన నర్సీపట్నం పట్టణ జనాభా ప్రాతినిధ్యంగా 120 అడుగుల రోడ్డు విస్తరణ చేయడంలో ఎటువంటి సందేహం లేదని సీపీఐ అనకాపల్లి జిల్లా కార్యదర్శి బాలేపల్లి వెంకటరమణ అన్నారు. గురువారం విలేకరులతో మాట్లాడుతూ చుట్టుపక్కల ఉన్నటువంటి ఏజెన్సీ ప్రాంతం నలుమూల నుండి నర్సీపట్నం పట్టణ ప్రాంతానికి విద్య, వైద్యం, ఉపాధి కోసం ఇక్కడే రాకపోకలు కొనసాగిస్తున్నారన్నారు. వాహనదారులు, ఆటో, రిక్షా కార్మికులు, ట్రాఫిక్‌తో అనేక అగ చాట్లకు గురవు తున్నారని అన్నారు. వ్యాపారస్తులు, స్వచ్ఛంద సంస్థలు, ప్రజలు ఏకపక్షంగా ముందుకు వచ్చి భావితరాల భవిష్యత్తు కోసం నర్సీపట్నం రోడ్డు విస్తరణ అభివృద్ధికి అందరూ ఆలోచన చేయాలన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వ ప్రజా ఆస్తులను తాకట్టుపెట్టి పథకాల పేరుతో మోసం చేస్తూ అభివృద్ధి పనుల్లో రాష్ట్ర ప్రభుత్వం ఘోరంగా విఫలమైందన్నారు. సీసీ రోడ్లు డ్రైనేజీలు, కల్వర్టులు పూర్తి చేసి రోడ్డు విస్తరణ భవన యాజమాన్యాలకు గాను తక్షణమే పరిహారం ఇస్తూ రోడ్డు విస్తరణ పనులు త్వరగా చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి మాకిరెడ్డి రామునాయుడు, నర్సీపట్నం పట్టణ కార్యదర్శి జి.గురుబాబు, ఏఐవైఎఫ్ నాయకులు జి.రాధాకృష్ణ పాల్గొన్నారు.

అడుగడుగునా ప్రభుత్వ భూముల ఆక్రమణ

విశాలాంధ్ర - అచ్యుతాపురం: అచ్యుతాపురం పారిశ్రామిక వాడగా మారడంతో కబ్జా రాయుళ్లు పేట్రేగిపోతున్నారు. వందల పరిశ్రమలు అచ్యుతాపురం, రాంబిల్లి పరిసర ప్రాం తాల్లో నెలకొల్పడం భూముల ధరలు అమాంతంగా కోట్లకు పడగలెత్తడంతో గెడ్డలు, చెరువులు, కొండలు, వాగులు అన్న తేడా లేకుండా రెవెన్యూ సిబ్బంది కనుసన్నల్లో అక్రమ లే-అవుట్లు, భూ-కబ్జాలు చేస్తూ కోట్లకు అధిపతులౌతున్నారు. కొండకర్ల, చోడపల్లి, చీమలాపల్లి, వెదురువాడ, అచ్యుతాపురం ఇలా మండలంలో చాలా గ్రామాల్లో ఆక్రమణదారులు ప్రభుత్వ భుములు కబ్జాలు చేసి అక్రమ లే-అవుట్లు వేసినా రెవెన్యూ అధికారులు, సంబంధిత అధికారులు తమకేమీ తెలియనట్లు వ్యవహరిస్తున్నారు. ఎవరి ఫిర్యాదు మేరకైనా కబ్జాకు గురైన పోరంబోకు భూముల్లో, అక్రమ లే-అవుట్లలో అధికారులు హెచ్చరికల బోర్డులు పెట్టినప్పటికీ తొలగించి మరీ దర్జాగా అక్రమ లే-అవుట్లు వేస్తున్నారు. కొండలను సైతం పిండిచేస్తూ భారీ గెడ్డలను కప్పేస్తూ ఆక్రమణలకు పాల్పడు తున్న వారిపై జిల్లా రెవెన్యూ, అటవీశాఖ అధికారులు త్వరత గతిన స్పందించి కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

ఫుట్‌పాత్‌లపై ఉన్న ఆక్రమణలు తొలగించండి

జీవీఎంసీ కమిషనర్ రాజాబాబు

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: నగరంలో ఫుట్ పాత్‌లపై ఉన్న ఆక్రమణలను తొలగించాలని జీవీఎంసీ కమి షనర్ పి.రాజాబాబు పట్టణ ప్రణాళికాధికారులను ఆదేశిం చారు. గురువారం ఆయన క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా చిన్నవాల్తేరు నుండి అప్పుఘర్ వరకు నడక మార్గాన పర్య టించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఫుట్ పాత్‌లపై చాల వరకు ఆక్రమణలు ఉన్నాయని, కార్ల సర్వీ సింగ్ సెంటర్ వద్ద చాలా వరకు ఫుట్ పాత్‌ను ఆక్రమించి కార్లు పెడుతున్నారని వాటిని వెంటనే తొలగించాలని, ఇకపై శాశ్వతంగా ఫుట్‌పాత్‌లపై దుకాణాలు లాంటివి పెట్టకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని సచివాలయ ప్లానింగ్ కార్యదర్శు లను ఆదేశించారు. ఎలక్ట్రికల్ పోల్సుకు కేబుల్ వైర్లు వేలాడు తున్నాయని, వాటిని క్రమబద్దీకరించి కట్టాలని, అనవసర కేబుల్ వైర్లు వేలాడుతున్నాయని, వాటిని తొలగించాలని ఆదే శించారు. పలు చోట్ల మొక్కలకు ట్రిమ్మింగ్ చేసి ఆకర్షణీ యంగా తీర్చిదిద్దాలన్నారు. ఖాళీ స్థలాలలో పిచ్చి మొక్కలు తొలగించేలా ఆ స్థల యజమానులకు తెలిపి వారిచే శుభ్రం చేయించాలన్నారు. ప్రధాన రోడ్లకు కనక్టు అవుతున్న అప్రోచ్ రోడ్ల మరమ్మత్తులను చేపట్టి ఆకర్షణీయంగా కనిపించేలా చూడాలన్నారు. రేసవానిపాలెం గణేష్ నగర్ వద్ద ఉన్న ఖాళీ స్థలాన్ని ఆ స్థల యజమానులచే శుభ్రం చేయించాలని ఆదేశిం చారు. ఈ పర్యటనలో డిడి(హార్టికల్చర్) ఎం దామోదర రావు, జోనల్ కమిషనర్ విజయలక్ష్మి, డిసిపి సంజయ్ రత్నకుమార్, ఎసిపి వెంకటేశ్వర్లు, కార్యనిర్వాహక ఇంజినీర్ శ్రీనివాస్, డిప్యూటీ ఇంజినీర్ (ఎలక్ట్రికల్) లక్కోజి, ప్రజారోగ్యపు అధి కారులు, సచివాలయ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

యూనియన్ బ్యాంకు సిబ్బంది నిర్లక్ష్యం..

విశాలాంధ్ర - పద్మనాభం: పద్మనాభం మండలంలో ఎప్పుడూ రద్దీగా వుండే బ్యాంకులలో ఒకటి యూనియన్ బ్యాంక్‌గా చెప్పుకోవచ్చు. నిత్యం రద్దీగా ఉండే ఈ బ్యాంకులో మాత్రం వినియోగదారులకు బ్యాంకు సిబ్బంది కొంతమంది విధులు పట్ల నిర్లక్ష్యం చూపుతున్నారని ఆరోపణలు ఉన్నాయి. వినియోగదారుడు ఈకేవైసీ చేసుకోవడానికి కనీసం గంటల తరబడి సమయం వేచి వుండాల్సి వస్తుంది. దీనికి కారణం బ్యాంక్ సిబ్బంది నిర్లక్ష్య వైఖరి కారణమని చెప్పాలి. కూలి పని చేసుకునే రైతులు బ్యాంకుకు వెళితే ఆ రోజంతా వాళ్లకి అక్కడే గడిచిపోతుంది. బడా బాబులకు మాత్రం వెంటనే పనైపోతుంది. దానితోపాటు ఈ మధ్య బ్యాంకులో కొన్ని సేవలు మార్పు చేయడం వల్ల వినియోదారులు ఎక్కువ మంది అసహనం వ్యక్తం చేస్తున్నారు. రోజుకు నగదు విత్ డ్రా పరిమితి 20 వేలకు మించకూడదని నిబంధన పెట్టడంతో వినియోదారులు ఇబ్బంది పడుతున్నారు. అలాగే డ్వాక్రా మహిళలు కూడా ఇబ్బంది పడుతున్నారు. వారికి వచ్చే లోను 20 వేలు కంటే ఎక్కువ వస్తే అనేకమార్లు తిరగాల్సి వస్తోందని ఒకేసారి లోను అంతా ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని డ్వాక్రా మహిళలు కోరుతున్నారు. ప్రతిరోజు కూలి పని మానుకొని డ్వాక్రా లోన్ డబ్బులు కోసం ఎక్కువ రోజులు తిరగాల్సి వస్తోందని బ్యాంకు సిబ్బంది దృష్టిసారించి వినియోగదారులకు సక్రమంగా సేవలందించాలని పలువురు కోరుతున్నారు.

అగనంపూడి ఫ్లైఓవర్‌పై ఘోర రోడ్డు ప్రమాదం

విశాలాంధ్ర - కూర్మన్నపాలెం: జాతీయ రహదారి అగనంపూడి ఫైఓవర్‌పై గురువారం ఉదయం ఘోర రోడ్డు ప్రమాదం సంభవించింది. ఆగి ఉన్న లారీని తప్పించే క్రమంలో వేరొక లారీ ద్విచక్ర వాహనంపై వెళుతున్న ఓ యువకుడు, ఎనిమిదో తరగతి చదువుతున్న బాలుడును ఢీకొట్టడంతో సంఘటనా స్థలంలో ప్రాణాలు విడిచారు. ఇందుకు సంబంధించి దువ్వాడ పోలీసులు తెలిపిన వివరాల మేరకు అనకాపల్లి జిల్లా లంకెలపాలెం శ్రీరామ్ నగర్ కాలనీకి చెందిన మహమ్మద్ ససవ్ (30) స్థానికంగా ఉన్న పెట్రోల్ బంకు సమీపంలో టైర్లు పంక్చర్ షాపు నిర్వహిస్తున్నాడు. అదే కాలనీకి చెందిన పైలా సోమశేఖర్ (14) ఇరువురు కలిసి ద్విచక్ర వాహనంపై టిఫిన్ చేసేందుకు అగనంపూడి వచ్చారు. తిరుగు ప్రయాణంలో ఫ్లైఓవర్ పైకి వచ్చేసరికి మరమ్మతుల కారణంగా రహదారిపై ఆగిఉన్న లారీని తప్పించేం ప్రయత్నించారు.

ఈక్రమంలో అదే మార్గంలో బొగ్గుతో వెళ్తున్న భారీ లారీ వీరిని బలంగా ఢీకొంది. ఇద్దరి తలలపై నుంచి లారీ చక్రాలు వెళ్లి పోవడంతో నుజ్జు నుజ్జు అయ్యాయి. డ్రైవర్ పదం సత్యనారాయణను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. దీనిపై దువ్వాడ పోలీసుల కేసు నమోదు చేసి దర్యాప్తును కొనసాగిస్తున్నారు. మృతదేహాలను అనకాపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

సీఎస్ రావు మృతి విశాఖకు తీరని లోటు

మాజీ ఎమ్మెల్యే మానం ఆంజనేయులు

విశాలాంధ్ర - విశాఖ : విశ్రాంత ఐఈఎస్ అధికారి, ప్రజా స్పందన వ్యవస్థాపకులు చాగంటి సుందరరావు (సి ఎస్ రావు) మృతి విశాఖ అభి వృద్ధికి తీరని లోటని మాజీ శాసన సభ్యులు, విశా ఖపట్నం కో ఆపరేటివ్ బ్యాంక్ ఎమిరిటస్ చైర్మన్ మానం ఆంజనేయులు అన్నారు. సిఎస్ రావు పార్థి వదేహాన్ని గురువారం ఆయన సందర్శించి పూల మాలలు వేసి నివాళులర్పించారు. విశాఖ నగర ప్రజానీకం ఎదుర్కొంటున్న పలు సమస్యల పరిష్కా రానికి విశేష కృషి చేశారని అన్నారు. నగరంలో గల పాత సెంట్రల్ జైల్ స్థలంలో వాణిజ్య సముదాయాలు నిర్మించాలని భావించిన ప్రభుత్వ నిర్ణయాన్ని కాదని పోరాటం నిర్వహించి సెంట్రల్ పార్కు ఏర్పాటుకు కృషి చేశారని అన్నారు. విశాఖ కేంద్రంగా రైల్వే జోన్ ఏర్పాటు చేయాలన్న డిమాండ్ ఉద్యమంలో సిఎస్ రావు పాల్గొన్నారని గుర్తు చేశారు. సి ఎస్ రావు మృతదేహానికి నివాళు లు అర్పించిన వారిలో విశాఖపట్నం కో ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ చలసాని రాఘవేంద్రరావు, సీఈఓ పివి నరసింహామూర్తి, సిబ్బంది రెడ్డి శ్రీనివాస్, ఎర్రయ్య రెడ్డి తదితరులు ఉన్నారు.

పసుపు పంటకు మద్దతు ధర కల్పించాలి

విశాలాంధ్ర - పాడేరు: పసుపు పంటకు మద్దతు ధర కల్పించాలని కూరుతూ అమరావతిలో పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్ళి భాగ్యలక్ష్మి, అరకు చెట్టి పాల్గుణ, పాలకొండ విశ్వసరాయి కళావతి, పార్వ తిపురం అలజంగి జోగారావులు ఉప ముఖ్య మంత్రి, గిరిజన సంక్షేమ శాఖ మాత్యులు పీడిక రాజన్నదొరని కలిసి వినతి అందించారు. గిరిజన ప్రాంతాల్లో పసుపును మార్క్ ఫెడ్ ద్వారా కొను గోలు చేసి, మద్దతు ధరను కల్పించాలని కోరారు.

పశువులకు వ్యాధి నివారణ టీకాలు

విశాలాంధ్ర - అనంతగిరి: మండ లంలో గల చిలకలగడ్డ పంచాయతీ జీలుగుల పడు, వంతెన వాని పాలెం గ్రామాల్లో పశువులకు వ్యాధి నిరోధక టీకాలు వేసే కార్యక్రమం గురువారం చేపట్టినట్లు పశువైద్యాధికారి గణేశ్వరరావు తెలిపారు. ముఖ్య ంగా ఫుడ్ అండ్ మౌత్ డిసీజెస్ వ్యాధులకు గ్రామంలో ఉన్న సుమారు వందకు పైగా పశు వులకు టీకాలు వేసామని, వర్షాలు వచ్చే సమ యంలో పశువులు వ్యాధుల బారిన పడే అవకాశం ఉందని ముఖ్యంగా మూతి, కాళ్లకు అంటు వ్యాధులు ప్రబలే అవకాశం ఉండటంతో వాటి విరుగుడుకు టీకాలు ముందస్తుగా వేసినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో చిలకలగడ్డ ఎంపీటీసీ సభ్యురాలు మిత్రుల, సర్పంచ్ మజ్జి అప్పారావు, వీఆర్ఓ శంకర్రావు, వెటర్నరీ అసిస్టెంట్ అనిల్ తదితరులు పాల్గొన్నారు.

పెద్దింటి అమ్మవారి ఆలయం వద్ద అన్నదానం

విశాలాంధ్ర - మల్కాపురం: స్థానిక 61వ వార్డు మల్కాపురం గ్రామ దేవత పెద్దింటి అమ్మవారి ఆలయం వద్ద అన్నదానం చేపట్టారు. ప్రతి గురు వారం నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమం పురస్కరించుకొని గురువారం మజ్జి కైలాష్ తండ్రి సోమన్న పాత్రుడు జ్ఞాపకార్థం అన్నదానానికి కైలాష్ ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో బైపిల్లి ప్రసాద్, మజ్జి సొంనాథ్, భోగవిల్లి గాంధీ, ముదిలి రామకృష్ణ, పిల్లా శారదా, బంక సంతోష్, దాన్ సూరిబాబు, శాంతి, తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్ ద్వితీయ సంవత్సరం పరీక్షలు ప్రారంభం

విశాలాంధ్ర - ముంచింగిపుట్టు: మండల కేంద్రంలో గల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీ డియట్ ద్వితీయ సంవత్సరం పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభ మయ్యాయి. ఈ సందర్భంగా కళాశాల చీఫ్ సూపరిం టెండెంట్ శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం 170 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కావలసి ఉండగా 166 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారని ఆయన తెలిపారు. అలాగే వివిధ కారణాల వల్ల 4గురు విద్యార్థులు పరీక్షలకు గైర్హాజరయ్యారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో డిపార్ట్మెంటల్ ఆఫీసర్ గజపతి రమేష్ పాల్గొన్నారు.

పొట్టి శ్రీరాములు త్యాగం మరువలేనిది

విశాలాంధ్ర - యలమంచిలి రూరల్: ఆంధ్ర రాష్ట్ర సాధనకు ప్రాణాలు అర్పించిన అమరజీవి పొట్టి శ్రీరాములు 122వ జయంతి వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. మున్సిపల్ వైస్ చైర్మన్ అరేపు గుప్తా ఆధ్వర్యంలో స్థానిక పొట్టి శ్రీరాములు సర్కిల్ వద్ద ఎంపీపీ బోదెపు గోవింద్, మున్సిపల్ వైస్ చైర్మన్ గుప్తా, పట్టణ వైసీపీ అధ్యక్షులు బొద్దపు ఎర్రయ్య దొర తదితరులు పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ పొట్టిశ్రీరా ములు ప్రాణ త్యాగంతోనే ఆంధ్ర రాష్ట్రాన్ని సాధించు కోగలిగామని, ఆయన త్యాగాన్ని ఎవరు మరువలేనిదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం పెద్దలు రంగా పెద్ద, వైసీపీ రూరల్ అధ్యక్షులు కొల్లి త్రినాధ్, వైసీపీ నాయకులు మర్రి రాజు, వాసు, నర్సింహారావు, ఆర్య వైశ్య సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

గుమ్మలపాడు భూ సర్వే పట్ల జేసీ సంతృప్తి

విశాలాంధ్ర - రావికమతం: మండ లంలోని పలు గ్రామాల్లో భూ సర్వే నిర్వహించినప్పటికీ కొన్నిచోట్ల పూర్తిస్థాయిలో భూ సర్వే అవ్వకపోగా గుమ్మలపాడు గ్రామంలో పూర్తిస్థాయిలో 100 శాతం పూర్తి చేయటం పట్ల జిల్లా జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారి ఆనంద వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆమె గురువారం గ్రామానికి విచ్చేసి గ్రామ పెద్దలతో సమావేశమై మాట్లాడారు. భూ సర్వే పట్ల ఏమైనా అభ్యంతరాలు ఉంటే తెలపాలని కోరారు. గ్రామంలో ఎటువంటి సమస్యలు ఉన్నా తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. జిల్లాలో 141 గ్రామాల్లో భూ సర్వే ప్రారం భించినప్పటికీ కొన్ని గ్రామాల్లో మాత్రమే 100% భూ సర్వే పూర్తి అయిందన్నారు. రెండవ విడతగా 247 గ్రామాల్లో భూ సర్వే ప్రారంభించామని తెలిపారు. మార్చి నెలలో 100% పూర్తయిన గ్రామాల భూములు వివరాలు ఆన్లైన్లో పొందుపరుస్తామని తెలిపారు. అంతకుముందు అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించారు. ఈ కార్యక్రమంలో గ్రామ బంటు సన్యాసి నాయుడు, రెవిన్యూ ఇన్‌స్పెక్టర్ సతీష్, వీఆర్వో మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

జగన్ రెడ్డి బడ్జెట్ కొత్త సీసాలో పాత సారా

టీడీపీ జిల్లా అధ్యక్షులు బుద్ధ నాగ జగదీష్

విశాలాంధ్ర బ్యూరో - అనకాపల్లి: అసెంబ్లీ ప్రారంభంలో గవర్నర్ ప్రసంగం రాష్ట్ర అభివృద్ధిని ప్రజల సంక్షేమాన్ని సామాజిక న్యాయాన్ని మరుగుపరిచి అంకెల గారడీలతో మభ్యపెట్టి వంచన చేసేలా ఉందని, జగన్ రెడ్డి బడ్జెట్ కొత్త సీసాలో పాతసారాల ఉందని అనకాపల్లి జిల్లా టీడీపీ అధ్యక్షులు, మాజీ శాసనమండలి సభ్యులు బుద్ద నాగ జగదీశ్వరరావు ప్రభు త్వంపై విరుచుకుపడ్డారు. ఈ నాలుగేళ్లలో కొత్తగా పరిశ్రమలు పెట్టినట్టు గానీ ఉపాధి కల్పించినట్టుగానీ చెప్పలేని దుస్థితిలో ప్రభుత్వము ఉందని నాగ జగదీష్ అన్నారు. రాబోయే రోజుల్లో చేయబోయే ప్రణాళికలను భూతద్దంలో పెట్టి చూపించారని, నాలుగేళ్లుగా నవరత్నాలు పేరుతో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, నగదు బదిలీ పథకాలు, లెక్కల్లోనే ప్రసంగమంతా నిండి పోయిందని నాగ జగదీష్ పేర్కొన్నారు. ఇందులో కొత్తదనం ఏమీ లేదని కొత్తగా పథకాలు లేవని యువత భవిష్యత్తుకు భరోసానిచ్చే అంశాలు ఏమీ లేవని తెలిపారు. కేంద్రం రాష్ట్రానికి చేసిన అన్యాయం, రావలసిన నిధులు గురించి కనీస ప్రస్తావన లేదని ప్రత్యేక హెూదా విభజన హామీల ఊసే లేదని నాగ జగదీష్ మండి పడ్డారు. కార్మికుల వేతనాలు, కాంట్రాక్టు కార్మికుల రెగ్యులైజేషన్ విస్మరించారని, ఉద్యోగులు ఉపా ధ్యాయుల బకాయిలు సిపిఎస్ రద్దు ప్రస్తావనే లేదని మంత్రి పదవులతో సామాజిక న్యాయం రాదని దిశ యాప్‌తో మహిళలకు రక్షణ దొరకలేదని చట్టం అమలు ఊసే లేదని నాగ జగదీష్ విమర్శించారు. నాలుగేళ్లలో ఒక డీఎస్సీ నోటిఫికేషన్, ప్రతిఏటా జనవరి నెలలో నిరుద్యోగులకు జాబ్ క్యాలెండర్ ప్రస్తావన లేదని, రాష్ట్రంలో 50వేల 670 ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నాయని ఒక్క నోటిఫికేషన్ కూడా ఇవ్వలేదని, రాష్ట్రవ్యాప్తంగా రెండు లక్షల 46 వేల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నా ఇంతవరకు భర్తీ గురించి పట్టిం చుకపోవడం జగన్ రెడ్డి గారడీలకు నిదర్శనమని నాగ జగదీష్ అన్నారు.

బోయ వాల్మీకి బెంతు ఒరియాలను ఎస్టీ జాబితాలో కలపొద్దు

కేంద్ర గిరిజన వ్యవహారాల మంత్రి అర్జున్ ముండకి ఏపీ ఆదివాసి జేఏసీ వినతి

విశాలాంధ్ర - పాడేరు: షెడ్యూల్డ్ ప్రాంత ఆదిమ తెగలకు 100 శాతం ఉద్యోగ రిజర్వేషన్లు కల్పిస్తూ ఉద్యోగ నియామకాల చట్టం చేయాలని బోయ వాల్మీకి బెంతు ఒరియా కులాలను ఎస్టీ జాబితాలో చేర్చరాదని, అరకు పార్లమెంట్ సభ్యురాలు గొడేటి మాధవి సారథ్యంలో కేంద్ర గిరిజన వ్యవహారాల మంత్రి అర్జున్ ముండాను కోరినట్లు ఆంధ్రప్రదేశ్ ఆదివాసి జేఏసీ జిల్లా కన్వీనర్ రామారావు దొర, కుర్ర బలరాం, బూడిదే మాధవరావులు ఢిల్లీ నుండి మీడియాకు పంపిన పత్రిక ప్రకటనలో పేర్కొన్నారు. జీఓ నెం.3 సుప్రీంకోర్టు రద్దు చేసినందున తెలుగు రాష్ట్రాలలోని ఆదివాసులకు జనరల్ కోటలో ఉద్యోగాలకు పోటీ పడలేకపోతున్నారని ఇతర కులాలను ఎస్టీ జాబితాలో చేర్చడం వలన ఏజెన్సీ ప్రాంత ఆదివాసుల హక్కులకు భంగం కలుగుతుందని జేఏసీ నాయకులు కేంద్ర మంత్రికి వివరించగా సానుకూలంగా స్పందించి ఆదివాసులకు అన్యాయం జరగకుండా చూస్తామని అన్నారు. అలాగే ఆదివాసి చట్టాలు అమలు చేయవలసిన స్థానిక అధికారులైన కలెక్టర్, పీఓ, సబ్ కలెక్టర్, రెవిన్యూ యంత్రాంగం ఆదివాసి చట్టాలకు లోబడి పనిచేయకపోవడం వలన అనేక ఇబ్బందులు ఎదుర్కోవలసి వస్తుందని మా చట్టాలు అమలు కావడం లేదని ఆయా యంత్రంగాలు పనిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని మంత్రిని కోరగా తగ్గ చర్యలు తీసుకున్నట్లు స్పందించారని ఆదివాసి జేఏసీ రామారావు దొర తెలిపారు.

ప్రారంభమైన ఇంటర్ ద్వితీయ సంవత్సర పరీక్షలు



విశాలాంధ్ర బ్యూరో - అనకాపల్లి: ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సర పరీక్షలు గురువారం ప్రారంభ మయ్యాయి. బుధవారం ప్రథమ సంవత్సర పరీక్షలు ప్రారంభం కాగా గురువారం ద్వితీయ సంవత్సర పరీక్షలు ప్రారంభమయ్యాయి. జిల్లా వ్యాప్తంగా పరీక్షలు రాయడానికి 13270 మంది విద్యార్థులు హాల్ టికెట్ తీసుకోగా వారిలో రెగ్యులర్ విద్యార్థులు 11215 కాగా ఒకేషనల్ విద్యార్థులు 2055 ఉన్నారు. వీరిలో 299 మంది రెగ్యులర్ విద్యార్థులు, 73 ఉంది ఒకేషనల్ విద్యార్థులు పరీక్షకు హాజరు కాలేదు. మొత్తంగా 12901 మంది విద్యార్థులు పరీక్ష రాశారు. విద్యార్థుల హాల్ టికెట్స్, వారిని క్షుణ్ణంగా పరిశీలించి ఆయే పరీక్షా కేంద్రాల్లోకి పోలీసు అనుమతించారు. జిల్లా వ్యాప్తంగా పరీక్షలు ప్రశాంత వాతావరణంలో జరిగాయని అధికారులు తెలిపారు.

నిర్వాసితులను నిండా ముంచేస్తున్న ప్రభుత్వాలు

విశాలాంధ్ర - దేవీపట్నం: పోలవరం ప్రాజెక్టు ముంపు బాధిత కుటుంబాలను నిండా ముంచటంలో కేంద్రం రాష్ట్ర ప్రభుత్వాలు దొందూ దొందే అన్న చం దంగా మారాయని రంపచోడవరం మాజీ టిడిపి ఎమ్మెల్యే శీతంశెట్టి వెంకటేశ్వర రావు అన్నారు. గురువారం విశాలాం ధ్రతో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రైతుల జీవనాడి జాతీయ ప్రాజెక్టుగా ప్రకటించిన పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి బాధిత కుటుంబాలకు ఇవ్వాల్సిన ప్యాకేజీలలో ఇటీవల కేంద్రంలో మోడీ ప్రభుత్వం బడ్జెట్‌లో మొండి చేయి చూపిందని అన్నారు. బాధి తుల్లో సగానికి పైగా ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ అందని నిర్వాసితులు ఈ మార్చి నెలలో అయినా జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం పరిహారం అందిస్తుందని కళ్ళు కాయలు కాచేలా ఎదురుతెన్నులు చూస్తున్నా నిర్వాసితుల ఊసు రాష్ట్ర బడ్జెట్‌లో ఎత్తకపోవటం బాధాకరమన్నారు.

నేటి నుంచి గండి బాపనమ్మ జాతర మహోత్సవాలు



విశాలాంధ్ర - దేవీపట్నం: రంపచోడవరం మండలం సీతపల్లి గ్రామంలో వేంచేసియున్న మాతృశ్రీ గడి బాపనమ్మ అమ్మవారి జాతర మహోత్సవాలు శుక్రవారం నుంచి జరగనున్నాయని ఆలయ అధికారులు తెలిపారు. దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధీనంలో ఉన్న ఈ ఆలయంకు దూర ప్రాంతాల నుంచి కూడా భక్తులు అసంఖ్యాకంగా వస్తుంటారు. అనుకున్న కార్యాలు సిద్ధిస్తాయని భక్తుల విశ్వాసం. ఐదు రోజుల పాటు జరిగే ఈ ఉత్సవాలకు ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. భక్తుల రద్దీ దృష్ట్యా ఎక్కడా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా రంపచోడవరం ఎస్సై ఆధ్వర్యంలో గట్టి చర్యలు చేపడుతున్నారు .డప్పు వాయిద్యాలు, గరగ నృత్యాలు, సాంస్కృతిక కార్యక్రమాలతో భక్తులకు పలు కార్యక్రమాలు ఆలయ అధికారులు చేపడుతున్నారు.

క్రాప్ జాన్ సంస్థ వారి త్రమెంటాన్ స్టవ్‌ల పంపిణీ



విశాలాంధ్ర - చింతూరు: అల్లూరి సీతారామరాజు జిల్లా చింతూరు మండలం చట్టి కుమ్మూరు గ్రామ పంచాయతీలో క్రాప్ జోన్ సంస్థ ఆధ్వర్యంలో గురువారం త్రమెంటాన్ స్టవ్‌లను పంపిణీ చేశారు. భారతదేశంలో ప్రతిరోజు 80 కోట్ల మంది బయోమస్ కలుషిత ఇంధనాలు ఉపయోగించి తమ భోజనాన్ని వండుతు న్నారు. వాయు కాలుష్యం వలన 10 లక్షల అకాల మరణాలు సంభవిస్తున్నాయి అని అంచనా. గ్రామీణ ప్రాంత గృహాల్లో ఎక్కువమంది మట్టి పొయ్యిలను హానికరమైన వంట పద్ధతిని ఉపయోగిస్తున్నారు. ఈ పొగ విషపూరిత ఇండోర్ వాయు కాలుష్యం సృష్టిస్తుంది. ఊపిరితిత్తుల క్యాన్సర్‌తో సహా అనేక వ్యాధులకు దారితీస్తుంది. ఆ వ్యాధులను తగ్గించడం కొరకు క్రాప్ జోన్ సంస్థ వారు వీటిని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కుమ్మూరు సర్పంచ్ నాగార్జున, భద్రమ్మ, సెక్రెటరీ రఘుబాబు, వాలంటరీ రమేష్, అంజి, క్రాప్ జోన్ సంస్థ పోద్దయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆసుపత్రిలో ఓరల్ హెల్త్ సెలబ్రేషన్స్

విశాలాంధ్ర - చోడవరం: చోడవరం ప్రభుత్వ ఆసుపత్రిలో గడిచిన మూడు రోజులు నుండి నిర్వహిస్తున్న ఓరల్ హెల్త్ సెలబ్రేషన్స్‌లో భాగంగా గురువారం దంతాల సమస్యలు, శుభ్రం చేసుకునే విధానాలను సీనియర్ దంత వైద్యులు పి.సరోజిని తెలియజేశారు. ఈ నెల 20 వరకు వరల్డ్ ఓరల్ హెల్త్ సెలబ్రేషన్స్ నిర్వహిస్తున్నామని తెలిపారు. దంతాలు క్లీనింగ్ చేయకపోవడంతో వచ్చే వ్యాధులు గురించి ఆటో డ్రైవర్లకు ప్రేమ సమాజం పిల్లలకు, వృద్ధులకు అవగాహన సదస్సులు జరుపుచున్నారు.

ఖాంటీలో స్పిరిట్ ఆఫ్ ఫైర్ ఫిలిం ఫెస్టివల్

విశాలాంధ్ర - విశాఖ సిటీ: ఖాంటీలో మార్చి 3-6 తేదీల్లో జరిగిన స్పిరిట్ ఆఫ్ ఫైర్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో చిత్ర పరిశ్రమకు చెందిన పలువురు పెద్దలు పాల్గొని పలు అంశాలపై చర్చించారు. మాన్సిస్క్, ఉత్తరాదిలో జాతి సినిమా మరియు చిత్ర పరిశ్రమ అభివృద్ధికి అవకాశాలను చర్చించారు రష్యా, బిజినెస్ ప్రోగ్రామ్ ఈవెంట్‌లు ఆర్కిటిక్ కౌన్సిల్‌లో రష్యా ఛైర్మన్‌షిప్‌లో భాగంగా ఉన్నాయి 2021-2023, ఇది రోస్‌కాంగ్రెస్ ఫౌండేషన్ ద్వారా నిర్వహించబడుతుంది. ది స్పిరిట్ ఆఫ్ ఫైర్ ఫెస్టివల్ అతిపెద్ద రష్యన్ ఫిల్మ్ స్క్రీనింగ్‌లలో ఒకటి. పోటీ ఈ కార్యక్రమంలో దేశవ్యాప్తంగా మరో 16 దేశాల నుండి చలనచిత్రాలు ఉన్నాయి. పండుగలో కీలక భాగం ఖచ్చితమైన జాతి విశిష్టతతో సినిమా అని రష్యా అధ్యక్షుడి సలహాదారు అంటోన్ కోబ్యాకోవ్ అన్నారు.

ఘనజీవామృతం తయారీపై అవగాహన

విశాలాంధ్ర - రావికమతం: ప్రకృతి వ్యవసాయానికి అవసరమయ్యే ఘనజీవామృతం తయారీ విధానం క్లస్టర్ ఇన్‌చార్జ్ యర్రంశెట్టి నిర్మల ఆదేశాల మేరకు మండలంలో కవగుంట గ్రామంలో సర్పంచ్ దాసరి సూర్యకుమార్ వరహాలు ఆధ్వర్యంలో ఘనజీవామృతం తయారీ విధానం దాని యొక్క ఉపయోగాలు రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం రైతులకు ఎంతో మేలును కలిగిస్తుందని సర్పంచ్ తెలిపారు. అందువలన రైతులు అందరూ ప్రకృతి వ్యవసాయంపై అవగాహన పెంచుకొని సాగుకు సిద్ధం కావాలని ఆయన సూచించారు. ప్రకృతి వ్యవసాయం ద్వారా పండిన పంటను తినటం వలన మంచి ఆరోగ్యంతో పాటు పంట అధిక దిగుబడినీ కూడా సాధించుకోవచ్చునన్నారు. క్లస్టర్ ఇంచార్జ్ ఎర్రంశెట్టి నిర్మల మాట్లాడుతూ ఘనజీవామృతం పంటకు కావలసిన అన్ని సూక్ష్మ, స్థూల పోషకాలను ఇస్తుందని తెలిపారు.

మన్యంలో కురిసిన వడగండ్ల వాన

విశాలాంధ్ర - చింతూరు: అల్లూరి సీతారామరాజు జిల్లా చింతూరు రెవిన్యూ డివిజన్లోని గురువారం తుఫాను ప్రభావంతో కురిసిన భారీ వర్షంతో పాటు వడగళ్ల వాన కురిసింది. కూనవరం చింతూరు రెండు మండలాల మధ్య సీతారాంపురం వద్ద రహదారిపై భారీ వృక్షం నేల కూలడంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. ఎటపాక మండలంలోని భారీగా కురిసిన వడగళ్ల వాన రోడ్లపై పంట పొలాలపై పడిన వడగళ్ల రాళ్లతో నిండిపోయి కాశ్మీర్ మంచును తలపించింది. సాయంత్రం నాలుగు గంటలకు ప్రారంభమైన వాన ఏడు గంటల వరకు ఏకదటిగా కురవడంతో వాతావరణ ఒక్కసారిగా చల్లబడి నైరుతి రుతు ప్రభావం ఏర్పడింది. విద్యుత్కు అంతరాయం కలిగి సుమారు మూడు గంటల వరకు సరఫరా నిలిచిపోయింది. కురిసిన అకాల వర్షానికి మామిడి పూత నేలరాలి పోయింది. ఈ సంవత్సర ప్రారంభంలో వడగళ్లతో కూడిన వాన భారీ స్థాయిలో కురవడం ఇదే ప్రథమం.



17 నుంచి బోడకొండమ్మ శాంభరీదేవి జాతర

విశాలాంధ్ర - జికేవీధి: మండల కేంద్రంలోని గూడెం కాలనీ బోడకొండమ్మ శాంభరీదేవి జాతర ఈ నెల 17వ తేదీ నుంచి నిర్వహించనున్నట్లు ఉత్సవ కమిటీ గౌరవ అధ్యక్షుడు పసుపులేటి వినాయకరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మవారి జాతర ఎప్పటి మాదిరిగానే నాలుగు రోజుల పాటు వైభవంగా నిర్వహించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు. ప్రతీ రోజు అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు, సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేశామన్నారు.

ఫలసాయ రైతుల్లో వేసవి అప్రమత్తత అవసరం

విశాలాంధ్ర - దేవీపట్నం: జీడిమామిడి తోటలలో ఇటీవల వరస అగ్ని ప్రమాదాలు జరగటం అత్యంత బాధా కరమని మామిడి, జీడిమామిడి రైతులు వేసవిలో అప్రమత్తంగా ఉండాలని ప్రాజెక్టు అగ్రికల్చర్ అధికారి కె.చిట్టి బాబు సూచించారు. గురువారం క్షేత్ర స్థాయి పరిశీలనలో భాగంగా రైతులకు పలు సూచనలు సలహాలు ఇచ్చారు. జీడి మామిడి తోటల్లో ఎన్ ఆర్‌ఈజి ఎస్ పథకం ద్వారా అర్ధ చంద్రాకారపు ట్రెంచీలు వృత్తా కారపు ట్రెంచీలు త్రవ్వకం ద్వారా ఎండు ఆకులు ట్రెం చీలలో కప్పటం ద్వారా ప్రమాదాలు నివారించ వచ్చన్నారు.

గంజాయి నిర్మూలనకు ప్రత్యేక నిఘా

అదనపు అడ్మిన్ ఎస్పీ తుహిన్ సిన్హా

విశాలాంధ్ర - చింతపల్లి: ఉమ్మడి విశాఖ ఏజెన్సీ ప్రాంతంలో గంజాయి నిర్మూలనకు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని అల్లూరి జిల్లా అదనపు అడ్మిన్ ఎస్పీ తుహిన్ సిన్హా అన్నారు. గురువారం జిల్లా అదనపు ఎస్పీ ప్రతాప్ శివ కిషోర్‌తో కలిసి విలేకరులతో మాట్లాడుతూ ఉమ్మడి విశాఖ ఏజెన్సీ ప్రాంతంలో 2021-22 ఏడాదిలో 7500 ఎకరాలలో గంజాయి సాగును ధ్వంసం చేయడం జరిగిందని, 2022-23 ఏడాదిలో 9.50 ఎకరాలలో గంజాయి సాగు ధ్వంసం చేయడం జరిగిందన్నారు. అల్లూరి జిల్లా మారుమూల ప్రాంతాలలో గిరిజనులు ఎవరూ గంజాయి సాగు చేపట్టడం లేదని, ఒరిస్సా రాష్ట్రంలో సాగు చేస్తున్న గంజాయిని మహారాష్ట్ర, తమిళనాడు రాష్ట్రాలకు తరలిం చేందుకు ఉత్తరప్రదేశ్‌కు చెందిన గంజాయి వ్యాపారులు అల్లూరి ఏజెన్సీ మారుమూల గ్రామాల ద్వారా మైదాన ప్రాంతాల మీదుగా ఆ రాష్ట్రాలకు తరలిస్తున్నారని, అల్లూరి ఏజెన్సీ ముఖ్య కూడళ్లతో పాటు, ఆంధ్రా ఒరిస్సా సరిహద్దు ప్రాంతాలలో కూడా ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.

గంజాయి సాగు, రవాణా, క్రయవిక్రయాల వంటి పేరు అల్లూరి జిల్లాలో వినిపించకుండా చూసేందుకు జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ ప్రత్యేక చొరవ తీసుకొని నిఘా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు సిఐ రమేష్, ఎస్సై అరుణ్ కిరణ్ పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలను డీఈఓ ఆకస్మిక తనిఖీ

విశాలాంధ్ర - చోడవరం: చోడవరంలోని ప్రభుత్వ పాఠశాలలను అనకాపల్లి జిల్లా విద్యాశాఖాధికారి వెంకట లక్ష్మమ్మ గురువారం ఆకస్మిక తనిఖీ చేశారు. పాఠశాలల్లో అమలు జరుగుతున్న లెర్నింగ్ ఇంప్రూవ్ మెంట్ కార్యక్రమం, బైజూస్ ట్యాబ్‌ల వినియోగం, మన బడి నాడు-నేడు కార్యక్రమాలు అమలును పరిశీలించారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయులు, విద్యార్థులు బైజూస్ టాబ్‌ల వినియోగంపై డి.ఈ.ఓ. అసంతృప్తి చెందారు. విద్యార్థుల ట్యాబ్‌ల వినియోగం పెంచమని ఉపాధ్యాయులను ఆదేశించారు. అనంతరం పదవ తరగతి విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ కష్టపడి విద్యార్థులందరూ చదివి ప్రభుత్వ పాఠశాలకు, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. పాఠ్యాంశాలపై ఏమైనా సందేహాలు ఉంటే ఉపాధ్యాయులను అడిగి వెంటనే తెలుసుకోవాలని, ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి అని తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వరరావు, మండల విద్యాశాఖాధికారి శ్రీనివాసరావు, ప్రధానో పాధ్యాయులు డి.వసంత, సి.ఆర్.పి. కె.వి.యమ్.నాయుడు పాల్గొన్నారు.

పేద గిరిజనులకు అండగా ఉంటాం: చెట్టి వినయ్

విశాలాంధ్ర - హుకుంపేట: కష్ట, నష్టాల్లో ఉన్నావారికి పేద గిరిజనులకు తోడుగా ఉండి ఆదుకుంటా మని అరుకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ తనయుడు, వైఎస్ఆర్సీపీ పార్టీ యువజన విభాగం రాష్ట్ర కార్యదర్శి చెట్టి వినయ్ అన్నారు. మండలంలోని మెరకచింత పంచాయతీ కేంద్రానికి చెందిన గ్రామ వలంటీర్ గెమ్మెలి బుల్లిబాబు భార్య అప్పలమ్మ 7నెలల గర్భిణీకి హైబీపీ, బిడ్డ పెరుగుదల సరిగ్గా లేదని పాడేరు ఆస్పత్రిలో చికిత్స పొందుతుండగా మెరుగైన వైద్యం కోసం కేజీహెచ్‌కు వెళ్లాలని వైద్యులు చెప్పడంతో ఖర్చుల కోసం కనీసం డబ్బులు లేవని ఆమె భర్త బుల్లిబాబు వాట్సాప్‌లో మెసేజ్ పెట్టడంతో స్పందించిన వినయ్ ఆర్థిక సాయం చేశారు. పాడేరులోని ఆసుపత్రిలో ఆమె ఆరోగ్య పరిస్థితులను వైద్యాధికారులను అడిగి తెలుసుకున్నారు. పరిస్థితి బాగోలేదని వైద్యులు చెప్పగానే వెంటనే అంబులెన్స్ ఏర్పాటు చేసి విశాఖ కేజీహెచ్ కు దగ్గరుండి పంపించారు. మెరుగైన వైద్యం అందించాలని కేజీహెచ్‌లోని ట్రైబల్ సెల్ అధికారులతో ఫోన్లో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల సోషల్ మీడియా కో కన్వీనర్ కే కోటిబాబు, అల్లూరి జిల్లా వాలంటరీ యూనియన్ ప్రధాన కార్యదర్శి కొండబాబు తదితరులు పాల్గొన్నారు.

శ్రీ చైతన్య స్కూల్లో ఫ్యామిలీ గ్లోరీ వేడుకలు



విశాలాంధ్ర - పెందుర్తి : స్థానిక శ్రీ చైతన్య పాఠశాలలో స్మార్ట్ లివింగ్ ప్రోగ్రాంలో భాగంగా ఫ్యామిలీ గ్లోరీ అనే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు తమ తల్లిదండ్రులకు పాద పూజలు చేసి వారి ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ వి.తారకేశ్వ రరావు మాట్లాడుతూ తల్లిదండ్రుల యొక్క గొప్పతనాన్ని వివరిస్తూ అమృతం దొరికితే తాగే వారు ఆ దేవతలు అయితే...అదే అమృతం దొరికితే బిడ్డలకు పంచి ఇచ్చే వాళ్లు తల్లిదండ్రులు అని కొనియాడారు. ఉద్యోగాలతో తీరిక లేకుండా ఉండుట వలన పిల్లలకు, తల్లిదం డ్రులకు మధ్య అనుబంధాలు తగ్గుతున్నాయని తెలియ చెప్పడంలో భాగంగా శ్రీ చైతన్య యాజమాన్యం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని తెలిపారు. తల్లిదండ్రులు మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు ద్వారా పెద్దల్ని ఎలా గౌరవించాలో వారి పట్ల ఎలా ప్రవర్తించాలో పిల్లలకు తెలుస్తుందని హర్షం వ్యక్తం చేశారు. ఉత్తరాంధ్ర పాఠశాలల ఏ.జీ.ఎం ఎం.వి సురేష్, పాఠశాలల రీజనల్ ఇంచార్జ్ వై ఆశి బాబు విశాఖ జోన్ అకాడమిక్ కోఆర్డినేటర్ ఎల్ రాజేష్ విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో అకాడమిక్ డీన్ పి రవికుమార్ సి బ్యాచ్ ఇంచార్జ్ ఎం ఆర్ వి శేషగిరి , అసిస్టెంట్ డీన్ న్ ఎస్ వి గోవిందరావు ఇతర ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రిలో గ్లకోమా వారోత్సవాలు

విశాలాంధ్ర - పెందుర్తి: జీవీఎంసీ 93వ వార్డు, వేపగుంట, నాయుడుతోట సమీపంలోని ప్రఖ్యాత కంటి ఆసుపత్రి శంకర్ ఫౌండేషన్ వైద్యాలయంలో గ్లకోమా వారోత్సవాలు ఈనెల 12 నుండి 18 వరకు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో గురువారం ఆసుపత్రి నుండి వేపగుంట కూడలి వరకు సీనియర్ వైద్యులు డాక్టర్. రవీంద్ర అద్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వ హించి గ్లకోమా వలన కలుగు కష్టనష్టాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా డా. రవీంద్ర మాట్లా డుతూ గ్లకోమా నిశ్శబ్దంగా కంటిచూపును నాశనం చేస్తుందని తెలిపారు. ఈ వ్యాధికి సకాలంలో వైద్యం చేయించుకోకపోతే భారీనష్టం కలుగుతుందని చెప్పారు. శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రిలో అన్నిరకాల కంటి సమస్యలకు నాణ్యమైన వైద్యం అందుబాటులో ఉందని చెప్పారు. కాగా వారోత్సవాలు సందర్భంగా సిబ్బందికి పలురకాల పోటీలు నిర్వహించారు. విజేతలకు 18న బహుమతులు అందచేయనున్నారు. కార్యక్రమంలో డాక్టర్. మంజువల్లి, సిబ్బంది పాల్గొన్నారు.

ధైర్యంగా పరీక్షలు రాయండి

ఏఐఎస్ఎఫ్ అల్లూరి జిల్లా కన్వీనర్ రాజశేఖర్

విశాలాంధ్ర - చింతపల్లి: అల్లూరి జిల్లాలో ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సరాల పరీక్షలు రాస్తున్న విద్యార్థిని విద్యార్థులు ధైర్యంగా పరీక్షలు రాయాలని అల్లూరి జిల్లా ఏఐఎస్ఎఫ్ జిల్లా కన్వీనర్ కె రాజశేఖర్ అన్నారు. గురువారం విద్యార్థులను కలిసిన ఆయన వారికి పెన్నులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సరాలలో పరీక్షలు రాసి ఉత్తీర్ణత పొంది మంచి లక్ష్యాన్ని ఎంచుకొని చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలని విద్యార్థులకు సూచించారు. ఈ దశలోనే లక్ష్యాలను నిర్దేశించుకుని విద్యను అభ్యసిస్తే ఆశించిన ఉద్యోగాలు, ఆశించిన భవిష్యత్తు అందుతుందని, తద్వారా కుటుంబ సభ్యులకు భరోసాగా నిలిచి, గ్రామాల అభివృద్ధితోపాటు దేశ అభివృద్ధికి తోడ్పాటు అందించే వారిగా తయారు కావాలని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు.

మారుమూల రహదారులకు నిధులు మంజూరు చేయాలి

విశాలాంధ్ర - అనంతగిరి: మండలంలోని వివిధ పంచాయతీల్లో మారుమూల రహదారులకు నిధులు మంజూరు చేయాలని అనంతగిరి ఎంపీపీ శెట్టి నీలవేణి పాడేరు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి రోణంకి గోపాలకృష్ణను లిఖితపూర్వకంగా కోరారు. అనంతగిరి మండలం పైనంపాడు పంచాయతీలో ఐటిడిఎ పిఓ గోపాలకృష్ణతో కలిసి ఆమె గురువారం పర్యటించారు. ఈ సందర్భంగా పైనంపాడు పంచాయతీ బల్లమామిడి నుంచి కాకరపాడు వరకు తారురోడ్డు మంజూరు చేయాలని, దుర్గం రహదారికి నిధులు మంజూరు చేయాలని వేంగడ పంచాయతీ డొంకాపుట్ నుంచి మంద్రు వలసకు రహదారి మంజూరు చేయాలని, పినకోట పంచాయతీ రహదారి నుంచి పీసు మామిడి గ్రామానికి సిసి రోడ్లు వేయించాలని ఆమె కోరారు. అదేవిధంగా అనంతగిరి పీహెచ్‌సీలో ఇటీవల కూలిపోయిన ప్రహరీని తొలగించి నూతనంగా ప్రహరీ మంజూరు చేయాలని ఆమె పీఓను కోరారు. అనంతగిరి గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ పాఠశాల రెండు వద్ద ప్రహరీ ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా ఆమె వినతి పత్రం సమర్పించారు. అంతకుముందు కించుమండ రహదారి నుంచి పైనంపాడు వరకు 2016లో మంజూరై పీఎంజి పథకం కింద వేసిన రహదారి పనులను వాటి నాణ్యత పై ఐటిడీపీఓ రావడానికి గోపాలకృష్ణ ఆరా తీశారు. స్వయంగా రహదారి వెడల్పును పరిశీలించారు. స్థానికుల ఫిర్యాదు మేరకు రహదారి ఎంతవరకు పూర్తి చేశారు మిగిలిన పనులు ఏమైనా ఉన్నాయా అనే దానిపై ఆరా తీశారు. అనంతరం హుకుంపేట మండలం పట్టం గ్రామ సచివాలయాన్ని సందర్శించి అక్కడ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతగిరి ఎంపీడీవో కార్యాలయం కు ఫర్నిచర్ కు నిధులు మంజూరు చేస్తానని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పి ఆర్ డి ఈ రామన్, జేఈ విజయ్, కో ఆప్షన్ సభ్యుడు షేక్ మదీనా, మాజీ వైస్ ఎంపీపీ సీదరి గుండన్న, మాజీ ఎంపీటీసీ గంగన్న, వేంగడా ఎంపీటీసీ తమ్మన్న తదితరులు పాల్గొన్నారు.

మంత్రి, ప్రిన్సిపల్ సెక్రటరీల దృష్టికి సీఆర్టీల సమస్యలు



విశాలాంధ్ర - దేవీపట్నం: ఏజెన్సీ ప్రాంతంలో గిరిజన సంక్షేమ శాఖలో సీఆర్టీలు ఎదుర్కొంటున్న సమస్యలు, జీత భత్యాలు 10 నెలలకు బదులు 12 నెలలకు ఇప్పించాలని కోరుతూ గురువారం రంపచోడవరం ఎమ్మెల్యే నాగూలాపల్లి ధనలక్ష్మి, ఎమ్మెల్సీ అనంత ఉదయ భాస్కర్ వెలగపూడి సచివాలయంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రులు, గిరిజన సంక్షేమ శాఖామాత్యులు పీడిక రాజన్న దొర, గిరిజన సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ కాంతిలాల్ దండేలను కలిసి వినతి పత్రం అందజేశారు. సిఆర్టీలను క్రమబద్దీకరణ చెయ్యాలని కోరారు. దీనిపై వారు స్పందించి సీఆర్టీలకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్టు తెలిపారు.

23న ఆశీల వసూలు వేలం

విశాలాంధ్ర - మాకవరపాలెం: మాకవరపాలెం వారపు సంత ఆశీల వసూలుకు ఈ నెల 23న వేలం నిర్వహిస్తామని మాకవరపాలెం ఎంపిడిఒ అరుణశ్రీ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతీ మంగళవారం ఇక్కడ సంతకు వచ్చే దుకాణదారుల నుంచి ఆశీలు వసూలు చేసేందుకు ఏటా వేలం నిర్వహిస్తామన్నారు. ఈ నేపథ్యంలో 23వ తేదీ 10 గంటలకు మండల పరిషత్ కార్యాలయంలో వేలం నిర్వహిస్తామన్నారు. వేలంలో పాల్గనే వారు రూ.25వేల డిడి, రూ.లక్షల ష్యూరిటీ సొమ్ముతో హాజరు కావాలన్నారు. ఇతర వివరాలకు కార్యాలయంలో సంప్రదించాలన్నారు.

పంపిణీకి సిద్ధంగా గడ్డి విత్తనాలు

విశాలాంధ్ర - మాకవరపాలెం: పశుగ్రాసం కోసం రైతులకు పంపిణీ చేసేందుకు విత్తనాలు సిద్ధంగా ఉన్నాయని పశువైద్యాధికారి డాక్టర్ రామ్మోహనరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని మాకవరపాలెం, రాచపల్లి, బూరుగుపాలెం పశువైద్య కేంద్రాలకు మూడు టన్నుల కాకిజన్న గడ్డి విత్తనాలు వచ్చినట్లు తెలిపారు. వీటిని రాయితీపై రైతులకు అందజేయనున్నామన్నారు. విత్తనాలు కావలసిన వారు పశువైద్య కేంద్రానికి వచ్చి ఐదు కిలోల బ్యాగునకు రూ.120 చెల్లించాల్సిందిగా సూచించారు.

రెడ్‌మీ స్మార్ట్ ఫైర్ టీవీ విడుదల

విశాలాంధ్ర - విశాఖ సిటీ: దేశంలో నెంబర్ 1 స్మార్ట్ టీవీ బ్రాండ్ షావోమీ ఇండియా వినియోగదారుల కోసం స్మార్ట్ టీవీ వీక్షణ అనుభవాలను పునరావిష్కరించడమే లక్ష్యంగా రెడ్‌మీ స్మార్ట్ ఫైర్ టీవీ విడుదల చేసింది. సౌకర్యవంతమైన స్ట్రీమింగ్ అనుభవాలను అందించే రీతిలో అంతర్గతంగా నిర్మించిన ఫైర్ టీవీ తో రెడ్‌మీ స్మార్ట్ ఫైర్ టీవీ వైవిధ్యమైన పిక్చర్ ఇంజిన్, డాల్బీ ఆడియోను తమ శ్రేణిలో అత్యుత్తమ వినోద అనుభవాలను అందించేందుకు తీర్చిదిద్దబడింది. హై డెఫినేషన్ రెడీ డిస్‌ప్లేను అందించే రెడ్‌మీ స్మార్ట్ ఫైర్ టీవీలో అత్యంత శక్తివంతమైన 20 వాట్ స్పీకర్లు, డాల్బీ ఆడియో, డిటిహెచ్ హెచ్డి, డిటిఎస్ విరుచువల్ ఎక్స్ టెక్నాలజీ ఉన్నాయి. ఈ స్మార్ట్ టీవీ అమెజాన్ అలెక్సాతో రెడ్మీ వాయిస్ రిమోట్‌తో వస్తుంది.

ఉపాధి నిధులతో చెరువు పూడికతీత

విశాలాంధ్ర - వి.ఆర్.పురం: మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా మండలంలోని ఉమ్మ డివరం గ్రామం రెడ్డిగుంపునకు చెందిన అందెల వెంకటేశ్వర రెడ్డి పొలంలో చెరువు పూడికతీత పనులను రేఖపల్లి సర్పంచ్ పునేం సరోజిని గురువారం కొబ్బరికాయ కొట్టి లాంఛనంగా ప్రారంభించారు. సుమారు 7 లక్షలు నిధులతో ఈ పనులు చేపట్టనున్నట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఎఫ్ఏ గోపి, పూనెం సత్యనారాయణ, గ్రామస్తులు అందెల వెంకటరెడ్డి, రాజీరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జిల్లా యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షునిగా సూరిబాబు



విశాలాంధ్ర - చింతపల్లి: యువజన కాంగ్రెస్ అల్లూరు జిల్లా ఉపాధ్యక్షునిగా కొర్ర సూరిబాబు నియమితుల య్యారు. ఎస్ టీ సెల్ జిల్లా అధ్యక్షునిగా, ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధికార ప్రతినిధిగా ఉన్న ఆయనను విశాఖ లో జరిగిన యువజన కాంగ్రెస్ శిక్షణ సమావేశం లో అల్లూరి జిల్లా యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షునిగా ఆ పార్టీ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు నియమించారు. ఈ సందర్భంగా ఆయనకు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సూరిబాబు మాట్లాడుతూ %శాగ్రాజజ% అధికార ప్రతినిధిగా, జిల్లా %యా% సెల్ అధ్యక్షునిగా బాధ్యతలు నిర్వహిస్తున్న తనపై నమ్మకం ఉంచి, యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షునిగా బాధ్యత అప్పగించడం సంతోషంగా ఉందన్నారు. పార్టీ తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా మన్య ప్రాంతంలో ముఖ్యంగా పాడేరు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి అహర్నిశలు కష్టపడి పనిచేస్తానని రాబోయే ఎన్నికలలో నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ జెండా రెపరెపలాడించేందుకు తన వంతు కృషి చేస్తానని అన్నారు.

వైసీపీ ఆర్భాటాలకు రాష్ట్ర బడ్జెట్‌లో నిధులు



జనసేన నేత పరుచూరి భాస్కరరావు

విశాలాంధ్ర బ్యూరో - అనకాపల్లి: అసెంబ్లీ సమావేశాల్లో ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్‌లో వైసీపీ పార్టీ చేబడుతున్న గడప గడపకు కార్యక్రమం కోసం 532కోట్లు కేటాయించడం సిగ్గుచేటని జనసేన పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి, అనకాపల్లి నియోజకవర్గ ఇన్చార్జ్ పరుచూరి భాస్కర్‌రావు అన్నారు. దీనికి సంబంధించి ఆయన గురువారం పత్రిక ప్రకటన విడుదల చేశారు. ఒక పార్టీకి సంబంధించిన కార్యక్రమాల నిర్వహణ కోసం రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్ నుండి నిధులు కేటాయించడం చాలా ఆశ్చర్యంగా ఉందన్నారు. ఈ బడ్జెట్ లో ఐటీ శాఖకు కేటాయించిన 215 కోట్లు కన్నా వైసీపీ పార్టీ సొంత కార్యక్రమానికి కేటాయించిన నిధులే ఎక్కువగా ఉండడం ప్రభుత్వానికి రాష్ట్ర అభివృద్ధి కన్నా తమ పార్టీ అభివృద్ధి ఎంత ముఖ్యమో అర్థం చేసుకోవచ్చున్నారు. వివిధ కార్పొరేషన్లకు కేటాయించిన నిధులను చూస్తే ఆయా కార్పొరేషన్ల చైర్మన్లకు జీతాలు, హంగు ఆర్భాటాలకే సరిపోయేలా లేవన్నారు. ఒక పక్క పర్యావరణాన్ని ధ్వంసం చేస్తూనే మరోపక్క పర్యావరణం కోసం ఏకంగా 685 కోట్లు కేటాయించడం చూస్తుంటే తప్పకుండా ఈ నిధులు అన్నీ పక్క దారి పట్టేలా ఉన్నాయి అని అర్థం అవుతుందన్నారు. ఎప్పటిలాగానే కేవలం సంక్షేమంకే అధిక ప్రాధాన్యత ఇస్తూ తమ నవరత్నాలు పథకాలకే అధిక కేటాయింపులు చేశారన్నారు. ఇప్పటికే లక్షల కోట్లు అప్పుల ఊభిలోకి వెళ్ళిపోయి లక్ష కోట్లు కూడా ఆదాయం లేని మన రాష్ట్రం నవరత్నాలు సంక్షేమ పథకాల కోసం సుమారు 60వేల కోట్లు కేటాయించడం వలన తిరిగి ప్రజలే ఆ భారాన్ని మోయాల్సి వస్తుందన్నారు.

దివ్యాంగుల్లో ఆత్మ స్థైర్యాన్ని పెంపొందించాలి

విశాలాంధ్ర - చోడవరం: దివ్యాంగత్వం కలిగి ఉన్న పిల్లల్లో ఆత్మ స్థైర్యాన్ని పెంపొందించగలిగితే అద్భుతాలు సృష్టిస్తారని జిల్లా విద్యాశాఖ అధికారిణి వెంకట లక్ష్మమ్మ అన్నారు. చోడవరం జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో గురువారం నిర్వహించిన దివ్యాంగుల ఉపకరణ వైద్య నిర్ధారణ శిభిరానికి హాజరైన ఆమె మాట్లాడుతూ పిల్లలకు ప్రథమ గురువు తల్లి మాత్రమే అని తెలియజేశారు. ప్రభుత్వం దివ్యాంగుల కోసం ఎంతో ప్రతిష్టాత్మకంగా వివిధ కార్యక్రమాలు అమలు చేస్తున్నారని తెలిపారు. ప్రభుత్వ%శీ% అందజేస్తున్న వివిధ రకాల సేవలను నదుపాయాలను సద్వినియోగం చేసుకుని ఉన్నతముగా రాణించాలని కోరారు. మండల విద్యాశాఖ అధికారి శ్రీనివాసరావు మాట్లాడుతూ దివ్యాంగుల అభివృద్ధిలో కీలకపాత్ర వహించాల్సింది తల్లిదండ్రులేనని అన్నారు. రిసోర్స్ ఉపాధ్యాయులు, ప్రత్యేక ఉపాధ్యాయులు దివ్యాంగుల విద్య కోసం అహర్నిశం కృషి చేస్తున్నందుకు అభినందనలు తెలియజేశారు. జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల హెచ్.ఎం. వసంత

మాట్లాడుతూ దివ్యాంగ పిల్లలను ప్రతిరోజు పాఠశాలలకు పంపించినట్లయితే వాటిని సమాజంలో భాగస్వామ్యం చేయడం సులభం అవుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహిత విద్య సమన్వయ కర్త బి.శకుంతల, ప్రత్యేక ఉపాధ్యాయులు అప్పలరాజు, మహాలక్ష్మి నాయుడు దేవుడు బాబు, వర ప్రసాదు, రిసోర్స్ ఉపాధ్యాయులు జగన్నాథం నాయుడు పోలిరాజు, దేముడు నాయుడు పాల్గొన్నారు.

పౌష్టికాహారం నాణ్యతగా ఉండాలి

విశాలాంధ్ర - నర్సీపట్నం: స్త్రీ శిశు సంక్షేమ శాఖ ద్వారా గర్భిణులు బాలింతలు చిన్నారులకు అందించే పౌష్టికాహారం నాణ్యత గా అందించాలని ఎంపీడీఓ జయ మాధవి అన్నారు. గురువారం మం దలంలోని వేములపూడి మేజర్ పంచాయతీలోని అంగన్వాడి కేంద్రాలను, పంచాయతీ కార్యాల యాన్ని ఆమె ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి సత్యనారాయణ తో కలిసి అంగన్వాడి కేంద్రాలను తనిఖీ చేశారు. వేములపూడి అంగన్వాడి కేంద్రం -2 పరిశీలించి రికార్డులు సక్రమంగా ఉన్నాయా, లేదా పిల్లలకు, గర్భిణీలు, బాలింతలకు ఇచ్చే పౌష్టికాహారం ఏ విధంగా ఉంది అనే అంశాలను పరిశీలించారు. రికార్డులు ఎప్పటికప్పుడు అప్డేట్ గా ఉండాలని వర్కర్లకు సూచించారు. ప్రభుత్వానికి చెడ్డ పేరు రాకుండా ప్రతి ఒక్కరు బాధ్యతగా పనిచేయాలని సూచించారు . స్టాకు ఏ విధంగా వస్తున్నది ఆరా తీశారు .అనంతరం పంచాయతీ కార్యాలయంలో రికార్డులు తనిఖీ చేశారు.

ఏకలవ్య పాఠశాలలో ప్రవేశానికి దరఖాస్తులు



విశాలాంధ్ర - మారేడుమిల్లి: 2023- 24 సంవత్సరానికి గాను, ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలలో ఆరవ తరగతిలో ప్రవేశానికి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ ఎన్ జి కిషోర్ బాబు గురువారం ప్రకటనలో తెలిపారు. అల్లూరి సీతారామరాజు జిల్లా రంప చోడవరం ఐటీడీఏ పరిధిలో వై రామవరం, అడ్డతీగల, రాజవొమ్మంగి, రంపచోడవరం, మారేడుమిల్లి అలాగే చింతూరులో ఉన్న ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాల యందు ప్రవేశానికి విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలన్నారు. అలాగే రంపచోడవరం, చింతూరు, మారేడుమిల్లి, అడ్డతీగల పాఠశాలల యందు 7,8,9,తరగతిలలో ఉన్న సీట్లు ఖాళీలను మెరిట్ సాధించిన విద్యార్థులతో భర్తీ చేయడం జరుగుతుందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరు ఆన్లైన్లో దరఖాస్తును చేసుకోవాలన్నారు.

ఇంటర్ ద్వితీయ సంవత్సరం పరీక్షలు ప్రారంభం



విశాలాంధ్ర - హుకుంపేట: ఇంటర్ మీడియట్ ద్వితీయ సంవత్సర పరీక్షలకు గురువారం స్థానిక జూనియర్ కళాశాలతో పాటు మరో రెండు కస్తూర్బాగాంధీ, ఒకేషన్ కళాశాల విద్యార్థిని విద్యార్థులు హాజరయ్యారు. మొత్తం 258 మంది విద్యార్థులకు గాను 243 మంది విద్యార్థులు పరీక్షలు హాజరయ్యారని 15మంది విద్యార్థులు గైర్హాజరయ్యారని ప్రిన్సిపల్ సింహాచలం నాయుడు తెలిపారు. స్థానిక జూనియర్ కళాశాలలో పరీక్ష కేంద్రాన్ని సోమవారం విశాలాంధ్ర వచ్చిన కదనానికి స్పందించి ఐటీడీఏ పీవో గోపాలకృష్ణ సందర్శించి సీసీ కెమెరాలు, విద్యార్థి పరీక్ష గదులు పరిశీలించి మాస్ కాఫీంగ్ జరగకుండా చూడాలని, అలాగే విద్యార్థుల పరీక్షకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలని ఆయన ఆదేశించారు.

ఎండిఎంపై చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర - జికేవీధి: జికేవీధి మండలం గాలికొండ, ఎ.దారకొండ పంచాయతీలోని రేషన్‌కార్డు లబ్ధిదారులకు, అంగన్వాడీ, మిడ్డేమిల్స్ లబ్ధిదారులకు ఇవ్వవలసిన బియ్యం సమయానికి ఇవ్వకుండా ఎండిఎం నిర్లక్ష్యం చేయడం వల్ల ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారని గాలికొండ పంచాయతీ ఎంపిటిసి అంపురంగి బుజ్జి బాబు, సర్పంచ్ కాకూరు బుజ్జిబాబు, హిర్మియలు పేర్కొన్నారు. గురువారం వారు మాట్లాడుతూ ఈ విషయంపై స్థానిక తహశీల్దార్‌కు కూడా తెలియజేయడం జరిగిందన్నారు. కానీ మార్పు రాలేదన్నారు. స్థానిక సర్పంచ్, ఎంపిటిసిలు ఫోను చేసినా సమాధానం ఇచ్చే పరిస్థితి లేదన్నారు. గత రెండు నెలలుగా ఎ.దారకొండ పంచాయతీకి చెందిన తడకపల్లి, పెబ్బంపల్లి, గొల్లపల్లి పాఠశాలకి సంబంధించిన బియ్యం రాలేదన్నారు. దీనికి గల కారణం ఎండిఎం తంబ్ వేయకపోవడమేనన్నారు. ఈ పంచాయతీలకు సుమారు 30కిలోమీటర్లు దూరంలో ఉంటున్నాడని, కావున తక్షణమే విచారణ జరిపి ఎండిఎంపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

సందప తయారీ కేంద్రాల పరిశీలన



విశాలాంధ్ర - మాక వరపాలెం: జిల్లా పంచాయతీ అధికారి ఆర్.శిరీషా రాణి గురువారం మండలంలోని తాడపాల, పైడిపాల గ్రామాలను సందర్శించారు. ఈ సందర్భంగా చెత్త నుండి సంపద తయారీ కేంద్రాలను పరిశీలించారు. అనంతరం పంచాయతీలో ఇంటి పన్నుల వసూళ్లపై దృష్టి సారించాలని పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఈఒపిఆర్‌డి జి.హైమా వతి పి.అప్పలాచారి, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

ఫారెస్ట్ సెక్షన్ అధికారులకు, బీట్ ఆఫీసర్లకు శిక్షణ

విశాలాంధ్ర - సీలేరు: సీలేరు అటవీ రేంజ్ పరిధిలో శిక్షణ పొందుతున్న ఫారెస్ట్ సెక్షన్ అధికార్లకు, బీట్ ఆఫీసర్లకు చింతపల్లి సబ్ డిఎఫ్ఒ ఎస్ఎస్‌బి.రాజు ఆధ్వర్యంలో శిక్షణ ఇచ్చారు. 6వ బ్యాచ్ ఫారెస్ట్ సెక్షన్ అధికార్లు 9వ బ్యాచ్ ఫారెస్ట్ బీట్ ఆఫీసర్లు రెండు రోజులు శిక్షణలో భాగంగా సీలేరు అటవీశాఖ రేంజ్‌కు వచ్చారు. ఈ నేపధ్యంలో సీలేరు రేంజ్‌లో గల 1969, 1974 సంవత్సరాల్లో వలసగెడ్డ వద్ద నాటిన టేకు ప్లాం టేషన్‌పై చింతపల్లి సబ్ డిఎఫ్ఒ టేకు తోటల పెరు గుదలకు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి, అడవి సం రక్షణ అంశాలపై శిక్షణలో ఉన్న సిబ్బందికి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సీలేరు రేంజ్ అధికారి శ్రీనివాసరావు, ట్రైనీ ఫారెస్ట్ రేంజ్ అధికార్లు కుమారి, చిట్టితల్లి, వీరేంద్రబాబు, డిఆర్ఒ సిహెచ్.సింహాచలం వడాల్, దారకొండ ఫారెస్ట్ సెక్షన్ అధికారి కె.సతీష్ పాల్గొన్నారు.

హెచ్‌డీఎఫ్‌సీ, ఫ్లిప్‌కార్ట్ ఫస్ట్ కో-బ్రాండెడ్ క్రెడిట్ కార్డ్ ప్రారంభం

విశాలాంధ్ర/విశాఖపట్నం: భారతదేశంలోని అతిపెద్ద ప్రైవేట్ బ్యాంక్ హెచ్‌డీఎఫ్‌సీ, భారతదేశంలోని స్వదేశీ ఫ్లిప్‌కార్ట్ గ్రూప్ విస్తృతమైన ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ ఉనికిని కలిగి ఉన్న ఓమ్నిచానెల్ బి2బి ప్లాట్‌ఫారమ్ ఇండస్ట్రీ-ఫస్ట్ కో-బ్రాండెడ్ క్రెడిట్ కార్డ్ ను ప్రారంభించింది. ఫ్లిప్‌కార్ట్ హెూల్‌సేల్ సభ్యుల కోసం క్రెడిట్ కార్డ్ డిస్కవర్ గ్లోబల్ నెట్వర్క్ లో భాగమైన డైనర్స్ క్లబ్ ఇంటర్నేషనల్ నెట్వర్క్‌లో ఇది రన్ అవుతుంది. డైనర్స్ క్లబ్ కార్డులు ప్రపంచ వ్యాప్తంగా 200 కంటే ఎక్కువ దేశాలలో ఉపయోగించవచ్చు. ఈ సందర్భంగా ఫ్లిప్‌కార్ట్ హెూల్‌సేల్ బిజినెస్ హెడ్ కోటేశ్వర్ ఎల్ఎన్ మాట్లాడుతూ ఫ్లిప్‌కార్ట్ హెూల్‌సేల్‌లోని సభ్యులు ఫ్లిప్‌కార్ట్ హెూల్‌సేల్ ఆన్‌లైన్ ఖర్చులపై ఐదు శాతం క్యాష్‌బ్యాక్ ఇండస్ట్రీ ఫస్ట్ ఆఫర్‌ను పొందవచ్చున్నారు.

శిశు మరణాలు అరికట్టాలి

విశాలాంధ్ర - రాజవొమ్మంగి: రాజవొమ్మంగి ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ బాపన్నదొర మహిళ పోలీసులు, ఏఎన్ఎం, వెల్ఫేర్ఎడ్యుకేషన్ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. శిశుమరణాలపై దృష్టి పెట్టాలని, గర్భంతో ఉండగానే పిల్లల పెంపకం, ఆరోగ్యంపై అవగాహన కల్పించాలని తెలిపారు. డి వార్మింగ్ మాత్రల పంపిణీ, అంగన్వాడి సెంటర్లు, పాఠశాలల పని తీరును ఎప్పటికప్పుడు తనిఖీ చేయాలని, గర్భిణీలకు, బాలింతలకు సరైన పౌష్టికాహారం, వైద్యం అందేలా సచివాలయ సిబ్బంది, ఆశ వర్కర్లు చూడాలని ఆయన ఆదేశించారు. ప్రతి శుక్రవారం చెత్త నిర్వహణ చేపట్టాలన్నారు. సమస్యలు ఏమైనా ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు.

ఎమ్మెల్సీ ఫలితాలపై అంతటా ఉత్కంఠ

మొదలైన ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓట్ల లెక్కింపు ప్రక్రియ దాదాపు 40 గంటలు పైబడే లెక్కింపు కొనసాగుతుందని అధికారులు అంచనా



విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: ఉత్తరాంధ్ర ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలపై అంతట ఉత్కంఠ నెలకొంది. ఓట్ల లెక్కింపు ప్రక్రియకు అధిక సమయం పట్టిన నేపథ్యంలో నరాలు తెగే ఉత్కంఠతతో తుది ఫలితాల కోసం ఉత్తరాంధ్ర జిల్లాల ప్రజలు ఎదురు చేస్తున్నారు. ఉత్తరాంధ్ర పట్టభద్రుల శాసనమండలి అభ్యర్థి ఎన్నిక ఓట్ల లెక్కింపు ప్రక్రియ గురువారం ఉదయం 8 గంటలకు ప్రారంభమైనప్పటికీ, గురువారం రాత్రి 8 గంటల వరకు దాదాపు రెండు లక్షల బ్యాలెట్ ఓట్ల పత్రాలను కట్టలు కట్టడానికి సమయం సరిపోయింది. ఓటు లెక్కింపు ప్రక్రియ రాత్రి 8 గంటల తర్వాత ప్రారంభమైంది. ఈ ఓట్ల లెక్కింపు ప్రక్రియ శుక్రవారం రాత్రికి పూర్తవుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు. దాదాపు రెండు లక్షల ఓట్ల బ్యాలెట్ పత్రాలను కట్టలు కట్టి బాక్సుల్లో వేరు చేసి వేయడానికి అధిక సమయం పట్టిన నేపథ్యంలో లెక్కింపు ప్రక్రియ మరింత ఆలస్యం కానందుని అధికారులు అంటున్నారు. మొత్తం ఆరు జిల్లాల్లో పోలింగ్ 69.47 శాతం నమోదయింది. 2,00,926 ఓట్లు పోలయ్యాయి.

228 చెల్లుబాటు కానీ పోస్టల్ బ్యాలెట్ ఓట్లుతో ఆందోళన

ఉత్తరాంధ్ర పట్టభద్రుల నియోజవకర్గ ఎమ్మెల్సీ ఓట్ల లెక్కింపులో అభ్యర్థులను ఆదిలోనే పోస్టల్ ఇన్ వేలిడ్ ఓట్లు ముచ్చెమటలు పట్టించాయి. ఒకటి కాదు రెండు కాదు ఏకంగా 228 పోస్టల్ బ్యాలెట్ ఓట్లు చెల్లకుండా పోయాయి. ఆరుజిల్లాల్లో కలిపి 767 పోస్టల్ బ్యాలెట్లు అధికార యంత్రాంగం ఎన్నికల విధుల్లోకి పాల్గొన్న వారికి జారీ చేసింది. అయితే అందులో 583 మంది మాత్రమే ఓటును వినియోగించుకోగా, మళ్లీ అందులోనే 228 ఓట్లు చెల్లకుండా పోయాయి. దీనితో పోస్టల్ బ్యాలెట్ శుభ సూచికం అనుకున్న అభ్యర్థులకు గుండెల్లో రాయి పడినట్లు అయ్యింది. పోస్టల్ బ్యాలెట్ పరిస్థితే ఈ విధంగా ఉంటే చాలా చోట్ల బ్యాలెట్‌లో ప్రాధాన్యత ఓట్లు సక్రమంగా వేయలేదనే ప్రచారం జరిగింది. ఇప్పటికే ఎన్నికల ఫలితాలపై హైకోర్టు స్టే ఇచ్చిన నేపథ్యంలో ఫలితాలు ప్రక్రియ ఎలా ఉంటుందో అన్న ఆందోళన అందరిలో నెలకొంది.

కౌంటింగ్ కేంద్రంలోకి మీడియాకు నో ఎంట్రీ

ఎమ్మెల్సీ ఎన్నికల కౌంటింగ్ స్వర్ణ భారతి ఇండోర్ స్టేడియంలో జరిగింది. గతంలో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల కౌంటింగ్ సందర్భంగా మీడియాకు స్టేడియం లోపలకే అనుమతి ఉన్నప్పటికీ, ఈసారి మాత్రం అధికారులు స్టేడియం బయట పోర్టు కో వద్ద మీడియా సెంటర్ పెట్టి టీవీలు చూస్తూ వివరాలు తెలుసుకోవాలని చెప్పడంపై మీడియా ప్రతినిధులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికలకు, కౌంటింగ్‌కు సమాచార శాఖ అధికారులు ప్రత్యేక పాసులు జారీ చేసినప్పటికీ, కౌంటింగ్ ప్రక్రియ జరిగే స్టేడియం లోపలకు అనుమతి లేకపోవడంతో అధికారుల తీరుపై మీడియా ప్రతినిధులు తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. కేవలం కొంతమంది ఫోటోగ్రాఫర్లను లోపలికి అనుమతించి ఫోటోలు తీసిన వెంటనే బయటకు పంపేశారు. అధికారులు ఇచ్చే సమాచారం పైన ఆధార పడాల్సిన పరిస్థితి నెలకొంది.

అమరజీవి పొట్టి శ్రీరాములకు ఘన నివాళులు



విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం ఆమరణ నిరాహార దీక్ష చేపట్టి ప్రాణాలను అర్పించిన మహా పురుషుడు అమరజీవి పొట్టి శ్రీ రాములు అని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి కొనియాడారు. గురువారం ఆమె అమరజీవి పొట్టి శ్రీరాములు 123వ జయంతి సందర్భంగా జివిఎంసి ప్రధాన కార్యాలయంలో కమిషనర్ పి రాజాబాబు తో కలసి ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్ర సాధన కొరకు గాంధీ మార్గాన్ని ఎంచుకొని ఆమరణ నిరాహార దీక్ష చేసి మన రాష్ట్రాన్ని సాధించారని, అటువంటి మహెూన్నతమైన వ్యక్తి ఈ పుడమి ఉన్నంతవరకూ ఆంధ్రులుగా మనం గుర్తించుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్లు వై శ్రీనివాస రావు, డాక్టర్ వి సన్యాసి రావు, ఎస్ ఎస్ వర్మ, ఎగ్జామినర్ ఆఫ్ అక్కౌంట్స్ సి వాసుదేవ రెడ్డి, సెక్రటరి పి నల్లనయ్య, డిడి(హార్టికల్చర్) ఎం. దామోదర రావు, డిసి(రెవెన్యూ) ఎంవిడి ఫణిరాం, సహాయక ఎగ్జామినర్ ఆఫ్ అక్కౌంట్స్, తదితరులు పాల్గొన్నారు.

ఏపీ ఈపీడీసీఎల్‌లో....

ఆంధ్రప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ కార్పొరేట్ కార్యాలయంలో గురువారం అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. సీతమ్మధారలోని కార్పొరేట్ కార్యాలయ ఆవరణలో పొట్టి శ్రీరాములు చిత్రపటానికి ఏపీఈపీడీసీఎల్ డైరెక్టర్లు బి రమేష్ ప్రసాద్, డి చంద్రం, ఎ వి వి సూర్యప్రతాప్ లు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. సంస్థ హెచ్ఆర్ డి చీఫ్ జనరల్ మేనేజర్ ఎ రవికుమార్ అధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో చీఫ్ జనరల్ మేనేజర్లు డి సుమన్ కళ్యాణి, జె శ్రీనివాసరావు, ఎం రవీంద్ర, జనరల్ మేనేజర్లు, కార్పొరేట్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

విశాలాంధ్ర బ్యూరో - అనకాపల్లి: అమర జీవి పొట్టి శ్రీరాములు ఒక గొప్ప త్యాగ మూర్తి, భాషా ప్రయుక్త రాష్ట్రాల ఆద్యుడు మహనీయుడు అని జిల్లా రెవెన్యూ అధికారి వెంకట రమణ అన్నారు. గురువారం ఉదయం

స్థానిక కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా ఏర్పాటు చేసిన అమరజీవి పొట్టి శ్రీరాములు గారి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. అనంతరం మాట్లాడుతూ. అమరజీవి పొట్టి శ్రీరాములు 1901 మార్చి 16 న జన్మించి 1952 డిసెంబరు 15న అమరులయ్యారని అన్నారు. ఆంధ్ర రాష్ట్ర సాధన కొరకు 58 రోజులు ఆమరణ నిరాహార దీక్ష చేసి ప్రాణాలర్పించి, అమరజీవియైన మహాపురుషుడని ఆయన త్యాగ ఫలితమే ఆంధ్ర రాష్ట్రం 1956 నవంబర్1 న ఏర్పడిందని అన్నారు. పొట్టి శ్రీరాములు 1930లో ఉప్పు సత్యాగ్రహంలో పాల్గొని జైలుశిక్ష అనుభవించాడని, తర్వాత మళ్ళీ 1941-42 సంవత్సర కాలంలో సత్యాగ్రహాలు, క్విట్ ఇండియా ఉద్యమాల్లో పాల్గొనడం వల్ల మూడుసార్లు జైలుశిక్ష అనుభవించాడని అన్నారు. ఆంధ్రులకు భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు కారణ భూతుడైనవారని, మహాత్మా గాంధీ బోధించిన సత్యము, అహింస, హరిజనోద్ధరణ అనే ఆశయాలకొరకు జీవితాంతం కృషిచేసిన మహనీయుడని కొనియాడారు. ఈ మహనీయుని జ్ఞాపకార్థం రాష్ట్ర ప్రభుత్వం పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం స్థాపించిందని, నెల్లూరు జిల్లా పేరును 2008లో శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాగా మార్చారని, అమరజీవి పొట్టి శ్రీరాములు గారి గౌరవార్ధం తపాల శాఖ వారు 2000 మార్చి 16 లో ఒక ప్రత్యేక తపాల బిళ్ళను విడుదల చేసారని, మహనీయుల జయంతి వర్ధంతి కార్యక్రమాల ద్వారా వారి జీవిత విశేషాల నుండి స్ఫూర్తి పొంది యువత సన్మార్గంలో దేశ భక్తితో మెలగాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో, సిబ్బంది మరియు వివిధ శాఖల సిబ్బంది అధికారులు పాల్గొన్నారు.

గాజువాక : భాషా ప్రయుక్త రాష్ట్రం కోసం పోరాడిన మహనీయుడు స్వర్గీయ పొట్టి శ్రీరాముల నీ రాష్ట్ర సేవాదళ్ నేతలు కొనియాడారు. అమరజీవి పొట్టిశ్రీరాములు జయంతి గురువారం ఉక్కు నగరంలో జరిగింది. స్వర్గీయ పొట్టి శ్రీరాములు విగ్రహానికి సేవాదళ్ నేతలు పూలమాలలు వేసి నివాళులు

అర్పించారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ భాషా ప్రయుక్త రాష్ట్రం కోసం 56 రోజులు ఆమరణ దీక్ష చేపట్టి ఆంధ్ర రాష్ట్ర సాధనకు కృషి చేసిన మహనీయుడు స్వర్గీయ పొట్టి శ్రీరాములని కొనియాడారు. ఆయన చేసిన త్యాగ ఫలితమే నేటి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమని అన్నారు. ఈ సందర్భంగా ఆయనను స్మరించు కోవడం మనందరి బాధ్యత అని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సేవాదళ్ నేతలు బెల్లాల పెంట బాబు, కడిమిషెట్టి వీర్రాజు, దాసరి సొంబాబు, సి.హెచ్ రవికుమార్, కృష్ణమోహన్, మధుసూదన్, రామచంద్రరావు తదితరులు పాల్గొన్నారు

.రాజవొమ్మంగి: రాజవొమ్మంగి మండలం బోర్నగూడెం గిరిజన ఆశ్రమ బాలుర ఉన్నత పాఠశాల నందు శ్రీ పొట్టి శ్రీరాములు 123 జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆంధ్ర రాష్ట్ర అవతరణకు 58 రోజులు సుదీర్ఘ నిరాహార దీక్ష చేసిన మహనబావుడాని, భాషాప్రయుక్త రాష్ట్రల ఏర్పాటుకు కృషి చేసిన మహనీయుడని, మహాత్మాగాంధీ బోధించిన సత్యం, అహింస, హరిజనోద్ధరణ అనే ఆశయాలకు అనుగుణంగా నడిచినవాడని హెచ్ఎం ఎజ్రా శాస్త్రీ విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో



ఉపాద్యాయులు ప్రసాద్, బొడారపు కృష్ణ, ధర్మరాజు, కోటేశ్వరరావు, గంగన్నదొర తదితరులు పాల్గొన్నారు.

చోడవరం: చోడవరం వాసవీ క్లబ్ ఆధ్వర్యంలో గురువారం అమరజీవి పొట్టి శ్రీరాములు 122 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. శ్రీ వాసవి

మెయిన్ క్లబ్, వనితా క్లబ్ మరియు కపుల్స్ క్లబ్ ఆధ్వర్యంలో, ఆర్యవైశ్య చిన్న సత్రం భవనము వద్ద గల అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు విగ్రహానికి పాలుతో అభిషేకం చేసి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వియన్ కేసి జిఎఫ్ సిల్వర్ స్టార్ శ్రేయోభిలాషి వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్ కలగర్ల శేషగిరిరావు, డిస్ట్రిక్ట్ క్యాబినెట్ సెక్రటరీ వియన్ టూ స్టార్ కెసిజిఎఫ్ శ్రీనాథ్ వెంకట మధు, ఐపిసి వియన్ ఫైవ్ స్టార్ కేసిజిఎఫ్. పి.వి. రమణమూర్తి, వియన్. కేసిజిఎఫ్. పి. సునీల్, వీఎన్. కేసిజిఎఫ్. : శైలజ, సీఎంఆర్ ఇంచార్జ్ వియన్ సిల్వర్ స్టార్ కె సి జి ఎఫ్: బీ.రాజేష్, రీజనల్ చైర్ పర్సన్ వి ఎన్ కే సి జి ఎఫ్: కె. నాగేశ్వరరావు, జోన్ చైర్ పర్సన్ వి ఎస్ కే సి జి ఎఫ్: పి. సతీష్ , వాసవి మెయిన్ క్లబ్ , వనిత క్లబ్ ,కపుల్స్ క్లబ్ ప్రెసిడెంట్, సెక్రటరీ , ట్రెజరర్ లు, డైరెక్టర్లు, క్లబ్ సభ్యులు, ఆర్యవైశ్య సంఘ భవనం చైర్మన్ కొల్లూరు మంగరాజు గారు, కిరాణావర్తక సంఘం ప్రెసిడెంట్ పసుమర్తి వెంకట్ గారు, వర్తక సంఘం సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

పాయకరావుపేట: పట్టణంలోని ఇందిరా కాలనీలో ఉన్న జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి ఘనంగా నిర్వహించారు. పొట్టి శ్రీరాములు చిత్రపటానికి విద్యార్థులు తయారు చేసిన పూలమాలను అలంకరించి, పూలు చల్లారు. పొట్టి శ్రీరాములు జీవిత విశేషాలను, వారు ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం కోసం అశువులు బాసిన విధానాన్ని గురించి ఉపాధ్యాయలు వివరించారు. 5వ తరగతి హర్యాటగాజీ విద్యార్థి కోరగంటి దుర్గా యశ్వంత్ పొట్టి శ్రీరాములు వేషధారణలో ఏకపాత్రాభినయం చేసి అందరినీ మెప్పించాడు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సుందరరావు, ఉపాధ్యాయులు శ్రీనివాస్, భావన్నారాయణ, కుమార్, రమణరాజు, ప్రసాద్ , పద్మ, సుష్మ, విజయభాను కోటే తదితరులు పాల్గొన్నారు.

సీలేరు పరీక్షా కేంద్రం వద్ద సిట్టింగ్ స్క్వాడ్ ఏర్పాటు



విశాలాంధ్ర - సీలేరు: జికేవీధి మండలం సీలేరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎటువంటి మాస్ కాఫీయింగ్‌కు పాల్పడకుండా ఉన్నతాధికార్లు పరీక్షా కేంద్రంలో సిట్టింగ్ స్క్వాడ్‌ను ఏర్పాటు చేశారు. కళాశాల మొదటి రోజే ఒక విద్యార్థి మాస్ కాఫీయింగ్‌కు పాల్పడుతుండగా వెబ్ కాస్టింగ్ ద్వారా గమనించిన ఐటిడిఎ పిఒ గోపాలకృష్ణ ఆ విద్యార్థిని డీబార్ చేసిన సంఘటన తెలిసిందే. దీంతో అధికార్లు అప్రమత్తమై సీలేరు జూనియర్ కళాశాల సెంటర్‌లో సిట్టింగ్ స్క్వాడ్‌ను ఏర్పాటు చేశారు. సెంటర్‌లో మాస్ కాఫీయింగ్ జరగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించడంతో ఈ మేరకు విద్యార్థులు పరీక్షా హాల్‌లోకి వెళ్లే ముందే విద్యార్థులను క్షుణ్ణంగా తనిఖీ చేసి పంపించారు. కళాశాల పరిసర ప్రాంతాల్లో బయట వ్యక్తులు ఎవరూ సంచరించకుండా ఎస్సై రామకృష్ణ సివిల్, సీఆర్పీఎఫ్ పోలీసులను ఏర్పాటు చేసి పకడ్బందీ చర్యలు చేపట్టారు.

రాష్ట్ర అభివృద్ధి టీడీపీతోనే సాధ్యం

విశాలాంధ్ర - మారేడుమిల్లి: మారేడుమిల్లి మండలం వేటుకూరు పంచాయతీ పందిరి మామిడి కోట గ్రామంలో గురువారం మండల టీడీపీ అధ్యక్షులు గురుకు శేష కుమార్, ప్రధాన కార్యదర్శి పొడియం శ్రీనుబాబు ఆధ్వర్యంలో ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గురుకు శేష కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో వైఎస్ఆర్సిపి ప్రభుత్వం వచ్చిన తర్వాత రాష్ట్రం ఆదోగతి పాలు అయిందని నిత్యవసర వస్తువుల ధరలు అధికంగా పెరిగాయని ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. వైఎస్ఆర్సిపి ప్రభుత్వం వచ్చిన తర్వాత గిరిజనులకు అధిక మొత్తంలో కరెంట్ బిల్లులు వస్తున్నాయని, రోడ్లు అధ్వానంగా తయారయ్యాయని, ఇంటి పన్నులు అధికంగా పెంచారని అన్నారు. రాష్ట్ర అభివృద్ధి టీడీపీ ప్రభుత్వంతోనే సాధ్యమవుతుందన్నారు. వచ్చే 2024 ఎన్నికల్లో టీడీపీ ప్రభుత్వాన్ని గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు షేక్ సుభాన్, మండల ఉపాధ్యక్షులు కర్రీ సన్యాసిరెడ్డి. జీఎం వలస ఎంపీటీసీ

కోరగాని సువర్ణ రాజు, పెథకం శెట్టి రాము, కారం మంగయ్య, ఐ టీడీపీ మండల కోఆర్డినేటర్ పాము రాంబాబు, వేటుకూరు ఉప సర్పంచ్ కత్తుల కుమార్, వరప్రసాద్ రెడ్డి, సెక్రటరీ రేవుల జానకి రెడ్డి, కత్తుల సాంబశివరెడ్డి పాల్గొన్నారు.